


# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290



వార్త వేకువ

విలేకర్లు కావలెను.

వార్త వేకువ తెలుగు దినపత్రికకు

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వార్తల సేకరణ కొరకు రిపోర్టర్లు కావలెను. జర్నలిజంపై ఆసక్తిగల వారికి అవకాశం కల్పిస్తున్నాము. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించవచ్చును.

సెల్ - 9133444314



ప్రచురణ : రంగారెడ్డి   ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్   సంపుటి : 01   సంచిక : 56   వెల : 4   పేజిలు : 08   గురువారం 25 - 06 - 2026







# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290



వార్త వేకువ

విలేకర్లు కావలెను.

వార్త వేకువ తెలుగు దినపత్రికకు

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వార్తల సేకరణ కొరకు రిపోర్టర్లు కావలెను. జర్నలిజంపై ఆసక్తిగల వారికి అవకాశం కల్పిస్తున్నాము. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించవచ్చును.

సెల్ - 9133444314



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 56 వెల : 4 పేజిలు : 08 గురువారం 25 - 06 - 2026


# ఒకప్పుడు కేజీఎఫ్ ఇప్పుడు జొన్నగిరి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఒకప్పుడు కేజీఎఫ్ ఇప్పుడు జొన్నగిరి దేశవ్యాప్తంగా చర్చ
- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ప్రాజెక్టు ప్రారంభోత్సవం
- రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభం
- ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందన్న సీఎం
- ఈ గని ద్వారా రాష్ట్రానికి రాయల్టీ రూపంలో ఏటా రూ.144 కోట్ల వరకు ఆదాయం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 600 మందికి ఉపాధి అవకాశాలు






**వార్త వేకువ , కర్నూలు , జూన్ 24 :** రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమైందని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరిగేది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జొన్నగిరి గురించి చర్చ జరుగుతుందన్నారు. చమురు తర్వాత దిగుమతికి అధికంగా విదేశీ మారక ద్రవ్యం వాడేది బంగారానికే అన్నారు. ఇక్కడ ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైందని, - మిగతా 2 లో

## కొందరు రిలాక్స్ అవుతున్నారు
# అది కోవిడ్ కన్నా ప్రమాదకరం

- తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని కేడర్‌కు లోకేశ్ పిలుపు
- అధికారంలోకి వచ్చాక రిలాక్స్ అవ్వడం కోవిడ్ కన్నా ప్రమాదకరమన్నారు
- 'రెడ్ బుక్' తన పని తాను చేస్తుందని, ఎవరికీ అనుమానాలు అవసరం లేదని స్పష్టీకరణ
- సర్వే ప్రక్రియ కారణంగా ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం జులై 10కి వాయిదా
- కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, అంతా కూటమి ధర్మానికి కట్టుబడాలని సూచన



**వార్త వేకువ , అమరావతి, జూన్ 24 :** గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని, ఫేక్ వార్తలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని, అదే సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విపక్షంలో ఉన్నప్పుడు ఎలా - మిగతా 2 లో



## ఒకే వేదికపై
# 'ముగ్గురు' సీఎంలు

- నేడు తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం
- హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల సీఎంలతో పాటు కర్ణాటక సీఎం డీకే శివకుమార్
- రూ. 51 కోట్ల వ్యయంతో ఆరు నెలల్లో గేట్ల నిర్మాణం పూర్తి
- హోస్పేటలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొననున్న నేతలు

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 24 :** ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జవసత్వాలు రానున్నాయి. ప్రాజెక్టుకు కొత్తగా అమర్చిన స్పిల్‌వే గేట్లను నేడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి - మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు
# విస్తారంగా భారీ వర్షాలు

- 30వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు
- తెలంగాణలో 5 డిగ్రీల వరకు తగ్గనున్న ఉష్ణోగ్రతలు
- కోస్తాంధ్రలో, 28-30 మధ్య దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు
- తెలంగాణలోని 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**వార్త వేకువ , అమరావతి, జూన్ 24 :** ఎండలు, ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది. రాబోయే వారం రోజుల పాటు (జూన్ 30 వరకు) రెండు రాష్ట్రాలలోనూ నైరుతి రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి, హైదరాబాద్ - మిగతా 2 లో



# భారతీయులు అలాంటి పని చేయరు

- ఉక్రెయిన్‌లో భారత దళాలపై అమెరికాలో చర్చ
- జేడీ వాన్స్ భారత్ పేరును ప్రతిపాదించినట్లు వెల్లడి
- ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించినట్లు పుస్తకంలో ప్రస్తావన
- "భారతీయులు అలాంటి పని చేయరు" అని ట్రంప్ వ్యాఖ్య
- ఉక్రెయిన్‌పై శాంతి చర్చలకే భారత్ మద్దతు

**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 24 :** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల సమయంలో భారత సైన్యాన్ని శాంతి పరిరక్షక దళంగా పంపాలన్న ప్రతిపాదన ఓ దశలో అమెరికా అత్యున్నత స్థాయిలో చర్చకు వచ్చినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఆ ఆలోచనను అధ్యక్షుడు ట్రంప్ వెంటనే పక్కన పెట్టినట్లు తాజాగా విడుదలైన ఓ పుస్తకం వెల్లడించింది. అమెరికా జర్నలిస్టులు మ్యాగీ హాబర్‌మన్, జోనాథన్ స్వాన్ రాసిన 'రెజీమ్ ఛేంజ్: ఇన్‌సైడ్ ది ఇంపీరియల్ ప్రెసిడెన్సీ ఆఫ్ డొనాల్డ్ ట్రంప్' - మిగతా 2 లో

## భారత్‌కు ఊరట..
## 4 నెలల కనిష్ఠానికి ముడి చమురు ధరలు




# తెలంగాణలో జనసేన జోరు

- భారీ చేరికల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్
- తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టిన పవన్ కల్యాణ్
- తెలంగాణ జాయినింగ్స్ కమిటీ ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 24 :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన ఫోకస్ పెంచింది. తెలంగాణలో పార్టీ ఉనికిని చాటడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ - మిగతా 2 లో





## బీఆర్ఎస్ నేత
# బాల్క సుమన్‌కు బెయిల్

- ఇద్దరు పూచీకత్తు సమర్పించాలని ఆదేశం
- మే 30న అరెస్ట్ అయిన సుమన్‌కు ఇరవై ఐదు రోజుల తర్వాత బెయిల్
- జైలు నుంచి విడుదల కానున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 24 :** బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. సింగరేణి అధికారులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న కేసులో ఆయనకు బుధవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. ఇద్దరు వ్యక్తుల పూచీకత్తును సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ తీర్పుతో గత కొంతకాలంగా రిమాండ్‌లో ఉన్న సుమన్‌కు ఊరట లభించినట్లయింది. - మిగతా 2 లో

## తెలంగాణలో
# హిట్లర్ పాలన




- ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్
- తెలంగాణలో హిట్లర్ తరహా పాలన సాగుతోందన్న హరీశ్ రావు
- ఖమ్మంలో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందని ఆరోపణ
- మంత్రి పొంగులేటి ల్యాండ్ గ్రాబర్‌గా మారారంటూ తీవ్ర విమర్శ
- రైతు ఆశీర్వాద సభను క్షమాపణ సభగా మార్చాలని డిమాండ్

# పేదల ఓట్లు పోతే వాళ్ల ఆధార్ కార్డు, రేషన్ కార్డు పోతుంది


- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ హెచ్చరిక
- ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు సీఎం రేవంత్ ఆదేశం
- మహేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యంగా వ్యవహస్తే క్షమించేది లేదని స్పష్టం
- గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచన
- పేదల ఓటు హక్కులను కాపాడాలని పిలుపు



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 24 :** రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా పేదలు, బడుగు బలహీన వర్గాలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇవాళ జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, బీఎల్‌ఏలు, సర్పంచ్‌లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు ప్రతి అర్హత గల ఓటును కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. ఈ ప్రక్రియను సీరియస్‌గా పరిగణిస్తోంది. ఇవాళ ఉదయం జరిగిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, - మిగతా 2 లో

# సంపాదకీయం

## కృత్రిమ మాయలో మనిషి



'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది. కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి. ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరి వెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి-- తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

## తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు విస్తారంగా భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి -** వాతావరణ కేంద్రాలు వెల్లడించాయి. ఈ కాలంలో అనేక ప్రాంతాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు, గంటకు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ విస్తారమైన వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే.. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలతో కూడిన ఉత్తర కోస్తా ప్రాంతాలలో నేడు (24న) అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29, 30 తేదీలలో ఇక్కడ వర్షాల తీవ్రత మరింత పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు వంటి దక్షిణ కోస్తా జిల్లాలలో ప్రారంభంలో మోస్తరు వర్షాలు ఉండి, జూన్ 28 నుండి 30 మధ్య విస్తారంగా భారీ వర్షాలు కురిసే వీలుంది. రాయలసీమ ప్రాంతంలో ఆరంభంలో తక్కువగా ఉన్నప్పటికీ, వారం చివర్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. తెలంగాణలో నేడు (24న) ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ సహా ఎనిమిది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వారం చివరి నాటికి హైదరాబాద్, రంగారెడ్డితో పాటు దక్షిణ జిల్లాలకు కూడా ఈ వర్షాలు విస్తరించనున్నాయి.

## భారతీయులు అలాంటి పని చేయరు

**మొదటిపేజీ తరువాయి -** పుస్తకంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొన్నిరోజులకే వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశంలో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ఆ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆసక్తికరమైన సూచన చేసినట్లు పుస్తకం చెబుతోంది. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ అమలైతే అక్కడ శాంతి పరిరక్షణ కోసం యూరప్‌కు వెలుపల ఉన్న దేశాల సైన్యాన్ని వినియోగించవచ్చా? అని ఆయన ప్రశ్నించినట్లు రచయితలు పేర్కొన్నారు. ఆ సందర్భంలో భారత్ పేరును కూడా ఆయన ప్రస్తావించినట్లు తెలిపారు. అయితే ఈ ప్రతిపాదనపై ట్రంప్ నవ్వుతూ స్పందించినట్లు పుస్తకంలో ఉంది. "భారతీయులు అలా చేయలేరు. అలాంటి వ్యవహారాల కోసం ఖర్చు పెట్టరు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు రచయితలు పేర్కొన్నారు. అదే సమయంలో ప్రధాని మోదీతో తనకు ఉన్న స్నేహాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించినట్లు పుస్తకం వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ మొదటి నుంచీ ఒకే విధమైన వైఖరిని కొనసాగిస్తోంది. యుద్ధానికి బదులుగా చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పదేపదే చెబుతోంది. 'ఇది యుద్ధాల యుగం కాదు' అని ప్రధాని మోదీ పలుమార్లు స్పష్టం చేశారు. అయితే ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. అయినా ఈ అంశం భారత్‌లో కూడా చర్చకు వచ్చింది. 2025 ఏప్రిల్‌లో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ కాల్పుల విరమణ అమలైతే పరిమిత స్థాయిలో శాంతి దళాలను పంపే అవకాశాన్ని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. యూరప్ వెలుపల ఉన్న దేశాలు కూడా శాంతి పరిరక్షణలో పాత్ర పోషించవచ్చని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిరక్షణ కార్యకలాపాల్లో భారత సైన్యానికి విశేష అనుభవం ఉంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దక్షిణ సూడాన్, సోమాలియా, లెబనాన్ వంటి దేశాల్లో భారత బలగాలు గతంలో సేవలందించాయి. అయినప్పటికీ ఉక్రెయిన్ విషయంలో అలాంటి ప్రతిపాదన ఎప్పుడూ చర్చకు రాలేదు.

## తెలంగాణలో హిట్లర్ పాలన

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ తరహా పాలన సాగిస్తోందని, ఖమ్మం జిల్లాలో పేదల ఇళ్లను కూల్చివేస్తూ దమనకాండకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదలకు రక్షణగా నిలవాల్సింది పోయి, ల్యాండ్ గ్రాబర్‌గా వ్యవహరిస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. రఘునాథపాలెంలో ఇళ్ల స్థలాల నిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రఘునాథపాలెం పరిధిలోని సర్వే నంబర్ 218లో 625 నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేసి, గృహలక్ష్మి పథకం కింద లబ్ధి చేకూర్చామని ఆయన గుర్తుచేశారు. నిరుపేదలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడితే, ప్రస్తుత ప్రభుత్వం జేసీబీలతో వాటిని కూల్చివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన చింతకాని మండలంలో నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను 'రైతుల క్షమాపణ సభ'గా మార్చుకోవాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రైతుబంధు చెల్లింపులు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల అంశాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. గత కొంతకాలంగా రెవెన్యూ మంత్రికి వ్యతిరేకంగా భూ, మైనింగ్ సమస్యలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఒకప్పుడు కేజీఎఫ్ ఇప్పుడు జొన్నగిరి

**మొదటిపేజీ తరువాయి -** భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుందన్నారు. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి, త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో 5 వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుందని తెలిపారు. స్వర్ణగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుందని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారం శుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించిన సీఎం, ప్లాంటు రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం" అని చంద్రబాబు అన్నారు. "జొన్నగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుంది. ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజిన్‌గా మారుతుంది. ఇక్కడ నగల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆంధ్రప్రదేశ్ చిరునామాగా




మారింది. రాయలసీమకు ఇన్ని పరిశ్రమలు వస్తాయని అనుకున్నారా దేశంలోనే అతిపెద్ద డ్రోన్ సిటీ కర్నూలులో వస్తోంది. వీలైనంత త్వరగా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తాం. 2028 నాటికి రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ప్రారంభిస్తామన్న సీఎం చంద్రబాబు. ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుందనీ సీఎం తెలిపారు. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యూయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ కూడా, మన రాష్ట్రంలో పండని పంటలు లేవు, దొరకని ఖనిజాలు లేవనీ గుర్తు చేశారు. కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్‌తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్న చంద్రబాబు కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం, కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకు వస్తామన్నారు. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జూలై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నామని సీఎం ప్రకటించారు. అంతకుముందు హెలికాప్టర్లో 12 గంటలకు జొన్నగిరికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. జియో మైసూర్ సంస్థ ఎండి ప్రభాకరన్ గోల్డ్ ప్లాంట్లో బంగారం శుద్ధి చేసే ప్రాసెసింగ్ యూనిట్‌ను చంద్రబాబుకు తెలియజేశారు. ఉత్పత్తి అయిన బంగారం బిస్కెట్లు, చిన్నచిన్న బంగారు వస్తువులు చంద్రబాబుకు చూపించారు. అనంతరం సభ వేదిక చేరుకున్న సీఎం చంద్రబాబు, ఉత్పత్తి అయిన బంగారం బిస్కెట్లను ఐదు ప్రముఖ జ్యువెలరీ వ్యాపారస్తులకు సీఎం చేతుల మీదుగా అందజేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందని దానికి జొన్నగిరి నుంచి స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు.

# కొందరు రిలాక్స్ అవుతున్నారు... అది కోవిడ్ కన్నా ప్రమాదకరం

**మొదటిపేజీ తరువాయి -**
ఉన్నామో, ఇప్పుడూ అదే స్ఫూర్తితో ఉండాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక కొందరు కార్యకర్తలు రిలాక్స్ అవుతున్నారని, ఇది కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బు అని లోకేశ్ హెచ్చరించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడతాం, అధికారంలోకి రాగానే రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్న పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో కూర్చోవడం వల్ల నష్టపోయేది టీడీపీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలే" అని హితవు పలికారు. గొడ్డలి పార్టీ సృష్టించిన అడ్డంకులను అధిగమించి అధికారంలోకి వచ్చామని, ఈ స్ఫూర్తిని మరువొద్దని సూచించారు. గత ప్రభుత్వంలో బూతుల మంత్రులు కృష్ణా జిల్లా పరువు తీశారని, కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. "మహనీయులు పుట్టిన ఈ జిల్లాలో ఒక బూతుల మంత్రి, ఇంకొకరు కార్యకర్తలను వేధించేవారు. భువనేశ్వరమ్మ గారిని కూడా అవమానించారు. వారి పేర్లను ఎర్రబుక్కులో రాస్తున్నానని ఆనాడే చెప్పాను. రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది, దానిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు" అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని లోకేశ్ వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 సిలిండర్లు, తల్లికి వందనం రెండో విడత వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,000 టీచర్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా 10,000 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, ఆ పనులకే రూ.2,000 కోట్లు ఖర్చయిందని విమర్శించారు. వైసీపీ అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ అని, వారి తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల స్థాయిలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. "ఎస్ఐఆర్" ప్రక్రియ కొనసాగుతున్నందున 'ఇంటింటికీ ప్రచారం' కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తామని లోకేశ్ ప్రకటించారు. బీజేపీ-జనసేన-టీడీపీ కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, "నో మిస్ ఫైర్, నో క్రాస్ ఫైర్, నో విడాకులు" అన్నదే తమ విధానమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఇతర నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనసేన జోరు



**మొదటిపేజీ తరువాయి -** కార్యాచరణ మొదలుపెట్టారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ఇతర పార్టీల నుండి వచ్చే వలసలను సమన్వయం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన 'తెలంగాణ జాయినింగ్స్ కమిటీ'ని అధికారికంగా నియమించారు. పార్టీ భావజాలానికి ఆకర్షితులవుతున్న విద్యావంతులు, సామాజికవేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్/ఐపీఎస్ అధికారులు, తటస్థులను లైన్‌లోకి తెచ్చే బాధ్యతను ఈ ఏడుగురు సభ్యులకు అప్పగించారు. ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, డా. గడల శ్రీనివాస్ (తెలంగాణ రాష్ట్ర మాజీ మెడికల్ డైరెక్టర్), గొట్టిముక్కల నరేష్ రెడ్డి, అబ్దుల్ హనీఫ్, అల్లాడి తనీష్ (సినీ నటుడు), చిరాగ్ ప్రజీత్ గౌడ్, మేడూరి సరస్వతి (తెలంగాణ రాష్ట్ర మాజీ డీసీపీ). తెలంగాణ వ్యాప్తంగా వస్తున్న చేరికల విజ్ఞప్తులను ఈ జాయినింగ్స్ కమిటీ మొదట క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ తర్వాత ఆ రిపోర్టులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి క్లియరెన్స్ చేసి, నేరుగా అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తారు. అనంతరం పవన్ ఇచ్చే దిశా నిర్దేశం మేరకు త్వరలోనే హైదరాబాద్ వేదికగా భారీ ఎత్తున చేరికల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించనున్నారు.

## ఒకే వేదికపై 'ముగ్గురు' సీఎంలు



రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా పాల్గొంటారు. మూడు రాష్ట్రాలకు చెందిన కీలక నేతల సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తం రూ. 51 కోట్ల వ్యయంతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. 2024 ఆగస్టులో సంభవించిన వరదల సమయంలో ప్రాజెక్టు 19వ నంబర్ గేటు కొట్టుకుపోయింది. ఇది తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఆ సమయంలో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వంలోని సాంకేతిక బృందం తాత్కాలికంగా స్టాప్-లాక్ గేటును ఏర్పాటు చేసి నీటిని నియంత్రించింది. ఈ ఘటన అనంతరం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగి ప్రాజెక్టును పరిశీలించింది. భద్రతా కారణాల దృష్ట్యా పాత గేట్లన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుల మేరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా పనులు చేపట్టాయి. యుద్ధప్రాతిపదికన కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 33 కొత్త గేట్ల నిర్మాణాన్ని పూర్తి చేశాయి. ఈ కొత్త గేట్ల ఏర్పాటుతో వరదల సమయంలో నీటి ప్రవాహాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని, నీటి వృథాను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. రాయలసీమకు జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు ద్వారా కుడి ప్రధాన కాలువ కింద కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో సుమారు 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు కూడా ఈ ప్రాజెక్టు తీరుస్తోంది. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం నేతలందరూ హోస్పేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.

# భారత్‌కు ఊరట.. 4 నెలల కనిష్ఠానికి ముడి చమురు ధరలు

**76 డాలర్ల సమీపంలో బ్రెంట్ క్రూడ్ ధర**

**నెల రోజుల్లో 20 శాతానికి పైగా తగ్గిన ధరలు**

**అమెరికా-ఇరాన్ చర్చలతో తొలగిన సరఫరా భయాలు**

**భారత్‌కు దిగుమతి వ్యయంలో ఊరట**

**హార్మూజ్‌లో అంతరాయం వస్తే మళ్లీ పెరగొచ్చని హెచ్చరిక**

**మొదటిపేజీ తరువాయి -** కొన్ని రోజుల క్రితం వరకు ప్రపంచ మార్కెట్లను కలవరపెట్టిన చమురు ధరలు ఇప్పుడు క్రమంగా దిగొస్తున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ప్రయత్నాలు ముందుకు సాగడం ఇందుకు ప్రధాన కారణాలు. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు నాలుగు నెలల కనిష్ఠ స్థాయికి చేరాయి. ఇది చమురు దిగుమతులపై ఆధారపడే భారత్‌కు శుభవార్తగా ఊరటనిచ్చే విషయం. బుధవారం ట్రేడింగ్‌లో అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల సమీపంలో కొనసాగింది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) ధర 72 డాలర్ల వద్ద ట్రేడైంది. ఒకే రోజులో ఈ రెండు సూచీలు ఒక శాతానికి పైగా తగ్గాయి. గత నెల రోజుల్లో బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు 20 శాతానికి పైగా పడిపోవడం గమనార్హం. ఇరాన్ సంక్షోభం ప్రారంభమైన సమయంలో హార్మూజ్ జలసంధి మీదుగా చమురు సరఫరా దెబ్బతింటుందనే భయాలు మార్కెట్లను కలవరపరిచాయి. అయితే పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో నిలిచిపోయిన చమురు ట్యాంకర్లు మళ్లీ ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం రావడంతో మార్కెట్లలో ఆందోళన తగ్గింది. అమెరికా, ఇరాన్‌తో పాటు ప్రాంతీయ దేశాల మధ్య జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు కూడా పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తున్నాయి. సరఫరాలో పెద్ద అంతరాయం ఉండకపోవచ్చనే అంచనాలు బలపడటంతో చమురు ధరలపై ఒత్తిడి పెరిగింది. దీంతో ప్రపంచ ఇంధన మార్కెట్లలో గత కొంతకాలంగా కనిపించిన ఆందోళన తగ్గుముఖం పట్టింది. చమురు ధరల తగ్గుదల భారత్‌కు ప్రత్యేకంగా లాభదాయకంగా మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దేశం తన అవసరాల్లో ఎక్కువ భాగం ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి ధరలు తగ్గితే దిగుమతి వ్యయం తగ్గుతుంది. ద్రవ్యోల్బణంపై ఒత్తిడి కూడా కొంత మేర తగ్గే అవకాశం ఉంటుంది. అయితే పరిస్థితి పూర్తిగా సద్దుమణిగిందని చెప్పలేమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హార్మూజ్ జలసంధిలో మళ్లీ ఏదైనా అంతరాయం ఏర్పడితే ధరలు మరోసారి పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అందువల్ల ఇంధన మార్కెట్లు ఇంకా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి.

# పేదల ఓట్లు పోతే వాళ్ల ఆధార్ కార్డు, రేషన్ కార్డు పోతుంది

**మొదటిపేజీ తరువాయి -** నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ బాధ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ విషయంలో కొందరు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జిల్లాల వారీగా నిర్వహించిన అవగాహన సదస్సులకు చెందిన పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని, ఎవరెవరు నిర్లక్ష్యం చేస్తున్నారో పేర్లతో సహా వెల్లడించగలనని, కానీ ఆ పరిస్థితులు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించిన రేవంత్ రెడ్డి, ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. పేదల ఓట్లు జాబితాల నుంచి తొలగిపోతే వారి హక్కులు దెబ్బతింటాయని, అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్ విషయంలో పార్టీ నిర్ణయాలను పట్టించుకోని ఇన్‌ఛార్జ్‌లను తొలగించి కొత్తవారిని నియమిస్తామని హెచ్చరించారు. తీవ్రమైన ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించబోమని, పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తే సహించబోమని కూడా స్పష్టం చేశారు. మరో పది రోజులు వేచి చూస్తామని, అప్పటికీ పనితీరులో మార్పు రానట్లయితే చర్యలకు ఉపక్రమిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. గ్రామాల్లో సర్పంచ్‌ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని సూచించారు. దేశవ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలను గమనించాలని పేర్కొన్నారు. బంగాల్‌లో టీఎంసీ అప్రమత్తంగా లేకపోవడం వల్ల తీవ్ర నష్టం చవిచూసిందని తెలిపారు. ఇక్కడ కూడా బీజేపీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే అవకాశం ఉన్నట్లు హెచ్చరించారు. అందుకే ప్రతి అర్హత గల ఓటును కాపాడటమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని, బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలక పాత్ర పోషించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణతో ఓటరు జాబితాలను పరిశీలించాలని ఆదేశించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి నాయకుడు చురుగ్గా పాల్గొనాలని ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని ఆమె అభివర్ణించారు.

## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు బెయిల్

**మొదటిపేజీ తరువాయి -**
కేసు నేపథ్యం పరిశీలిస్తే, గత మే 26న జరిగిన పార్టీ సమావేశంలో బాల్క సుమన్, నాంపల్లిలోని సింగరేణి భవన్, మందమర్రిలోని జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు అశాంతిని రేకెత్తించేలా ఉన్నాయని పేర్కొంటూ సింగరేణి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు, మే 30న తెలంగాణ భవన్‌లో సుమన్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలులో సుమన్‌ను పరామర్శించి, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై విమర్శలు గుప్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నుండి బిల్లులు రాక మాజీ సర్పంచ్ ఆత్మహత్య

**ఇది ప్రజా ప్రభుత్వం కాదు..పాపాల ప్రభుత్వం...!**

**తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు**

**సుర్వి యాదయ్య గౌడ్**



**చౌటుప్పల్, జూన్ 24 (వార్త వేకువ) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలో మహ్మదాపూర్ గ్రామానికి రెండు పర్యాయాలుగా సర్పంచిగా పనిచేసిన మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ గ్రామ అభివృద్ధికై దాదాపు 30 లక్షల రూపాయలతో చేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నాడు.మాజీ సర్పంచ్ సంపత్ ది ఆత్మహత్య కాదని,ముమ్మాటికి ప్రభుత్వ హత్యగా బావించి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పంచాయతీ మంత్రి సీతక్క బాధ్యత వహించాలని తెలంగాణ సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.మరణించిన సంపత్ కు పూలమాలలు వేసి నివాళి అర్పించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.31 నెలలుగా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వ ఒక కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుందని అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం కాదు. పాపాల ప్రభుత్వం అని మండిపడ్డారు.మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే అవసరమైతే మంత్రుల ఇండ్ల ముట్టడి ఆందోళన కార్యక్రమానికి దిగుతామని హెచ్చరించారు.అనంతరం మాజీ సర్పంచ్ అంత్యక్రియల కార్యక్రమంలో క్రాంతిదళ్ అధ్యక్షులు డాక్టర్ పృథ్వీరాజ్,సర్పంచుల సంఘం జేఏసి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య గౌడ్ లు పాల్గొని పార్థివ దేహాన్ని పాడెపై మోశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి నెమలి సుభాష్ గౌడ్,మూడెం విద్యాసాగర్, నరసింహులు,గద్దెల రమేష్,జామ రాము,సన్నబోయిన కుమార్,దినేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణకు హలో ఉపసర్పంచ్-చలో హైదరాబాద్

**ఉప సర్పంచ్ హక్కుల కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**సుర్కంటి శ్రీధర్ రెడ్డి మందోళ్ల గూడెం గ్రామ ఉపసర్పంచ్.**

**ఉప సర్పంచ్ల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు**



**చౌటుప్పల్,జూన్24 (వార్త వేకువ)** యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాలు,గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు విధిగా ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న"హలో ఉపసర్పంచ్-చలో హైదరాబాద్" కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.హైద్రా బాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ఈ ధర్నా కార్యక్రమం పూర్తిగా ఉపసర్పంచుల హక్కులు,అధికారాల పరిరక్షణ కోసమేనని తెలిపారు.ముఖ్యంగా ఉపసర్పంచులకు ఉన్న చెక్ పవర్ రద్దు అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొ న్నారు.ఈ ఉద్యమానికి ఎలాంటి రాజకీయ రంగు లేదని,ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు.గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచుల హక్కులు,గౌరవం మరియు అధికారాల పరిరక్షణే ఈ ధర్నా ప్రధాన ఉద్దే శమని తెలిపారు.కావున యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి మండలం,ప్రతి గ్రామానికి చెందిన ఉప సర్పంచులు తమ బాధ్యతగా భావించి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జై ఉపసర్పంచ్-జై గ్రామ స్వరాజ్యం.

# మూడు సంవత్సరాల న్యాయ పరిపాలన శిక్షణ పొందుటకి షెడ్యూల్డ్ కులాలకు చెందిన గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**రంగారెడ్డి జిల్లా 24 జూన్ (వార్త వేకువ) :** 2026-27 సంవత్సరమునకుగాను (3) సంవత్సరముల న్యాయ పరిపాలనలో శిక్షణ పొందుటకు రంగారెడ్డి, మేడ్చల్ మరియు వికారాబాద్ జిల్లాలకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాలకు చెందిన గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు కోరడమైనది.

**నిబంధనలు:**

1) సెంట్రల్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే గుర్తింపబడిన ఇన్స్టిట్యూషన్స్ మరియు సెంట్రల్ యాక్ట్ లేదా ప్రోవిజినల్ యాక్ట్ క్రింద లేదా ఇన్ కార్పోరేషన్ చేయబడిన లేదా స్థాపించబడిన, భారత దేశములోని ఏదేని యూనివర్శిటి నుండి ఏదేని ఫ్యాకల్టిలో బెసిక్ డిగ్రీ మరియు లా డిగ్రీ పొందినవారు.

2) అభ్యర్థి ఆతను / ఆమె తల్లిదండ్రులు / గార్డియన్ల వార్షిక ఆదాయము సంవత్సరమునకు రూ.2.00 లక్షలు మించరాదు.

3) అభ్యర్థి గత సంవత్సరములలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని యుండరాదు.

4) ఎంపిక చేయబడిన అభ్యర్థులు న్యాయ పరిపాలనలో (3) సంవత్సరముల వ్యవధికి శిక్షణ పొందవలసియుంటుంది.

5) ఎంపిక చేయబడిన అభ్యర్థులకు (3) సంవత్సరముల వరకు నెలకు రూ.3000/- లు స్టైఫండ్ **ఇవ్వబడును. (హాజరు పత్రము సమర్పించవలెను ).**

6) మొదటి సంవత్సరము మాత్రమే లా పుస్తకములు మరియు ఫర్నిచరు కొనుగోలు చేయు నిమిత్తము రూ.50,000/- లు మంజూరు చేయబడును.

7) ఈ శిక్షణ కొరకు రంగారెడ్డి, మేడ్చల్ మరియు వికారాబాద్ జిల్లాల అభ్యర్థులు మాత్రమే ఎంపిక చేయబడతారు.ఎంపిక చేయబడిన అభ్యర్థులు లా అధికారులు ఉన్న జిల్లా కోర్టులు, మొబైల్, కోర్టులు మరియు సెషన్ కోర్టు మరియు డివిజినల్ స్థాయి, తాలూకా స్థాయిలోని కోర్టులలోని గవర్నమెంట్ ప్లీడర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వగైరాల వంటి జిల్లాలోని లా అధికారులకు శిక్షణ నిమిత్తము పంప బడతారు.న్యాయపరిపాలనలో శిక్షణ పొందుటకు ఆసక్తి గల అభ్యర్థులు, వారి వివరాలను ఈపాస్ వెబ్సైటు ద్వారా తేదీ 31-07-2026 లోగా రిజిస్టరు చేసుకొనవలెను. అర్హులైన అభ్యర్థులు తరువాత తెలియచేయబడే తేదీన వ్యక్తిగత ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ జిల్లా యొక్క సెలక్షన్ కమిటి సమక్షమున జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా కార్యాలయము నందు హాజరు కావలసియుండును.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం...!

**- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**



**చౌటుప్పల్,జూన్24 (వార్త వేకువ):** గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,సర్పంచ్ జువ్వి నర్సింహ్మాలు అన్నారు.చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.15లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రాధాన్యత క్రమంలో అంచె లంచె లుగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపి స్తామని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ, సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంత మన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,దశాబ్ద కాలంగా ఆగిపోయిన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేయడంతో పాటు నిర్విరామంగా రేషన్ కార్డుల ప్రక్రియ చేపట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు,200యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ ఇలా ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, సామిడి సంధ్య,ఐతరాజు శారద లింగస్వామి,రాచకొండ భార్గవ్, జీడి ముద్ల శోభ,గునుగంటి వెంకటేశం,జంగం వెంకటమ్మ,మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి,కొంతం బుచ్చిరెడ్డి, నాయకులు బద్రి లింగయ్య,ఐతరాజు సత్తయ్య, రాచకొండ కృష్ణయ్య,సామిడి లింగారెడ్డి,ఊదరి లింగయ్య, రాచకొండ వెంకటేశం,ఊదరి స్వామి,గునుగంటి స్వామి,చెన్నోజు భూషణాచారి ,బోనకుర్తి హరికృష్ణ,ఊదరి రవి,జంగం అంజయ్య, ఐతరాజు రవీందర్,బత్తుల సింహాచలం,కొంతం శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు,కాలనీ వాసులు,గ్రామస్తులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ మండల,పట్టణ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్24(వార్త వేకువ)** చౌటుప్పల్ మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోయ దేవేందర్ మరియు కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాయకులుగా ఎదగాలనే వారు ప్రజలకు దగ్గరగా ఉంటూ,ప్రజల మాటను విని గౌరవించాలన్నారు.అప్పుడే ప్రజల హృదయాల్లో నిజమైన నాయకుడిగా ఉండిపోతామని అన్నారు.ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉంటూ ఆపద సాపదొచ్చిన ఆదుకునే గుణం కలిగి ఉండాలన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని కోరారు. అదేవిధంగా పార్టీని బలోపేతం చేస్తూ,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా,అధికార పక్షంలో ఉన్నమునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో మాత్రం ఒక ఎమ్మెల్యేగా నేను రాజీ పడలేదు.పడబోనని స్పష్టం చేశారు.నూతనంగా ఎంపికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుల ఇరువురిని అభినందించారు.గ్రామ,మండల,పట్టణ,నియోజకవర్గ స్థాయిలో అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే సరైన ఫలితాలు వస్తాయని, 2018 ఎన్నికల్లో మొత్తం టిఆర్ఎస్ పార్టీ గెలిస్తే మునుగోడు లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు.అందరూ కష్టపడతారని రాజకీయాలలో ఉండేవారు ఓపికతో పనులు చేసుకుంటూ పోతే పదవులు వాటంతల అవే వస్తాయని అన్నారు.నాయకుడనేవాడు వ్యక్తిగతంగా మంచివాడా,కాదా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడా లేదా ప్రజలకు మంచి పనులు చేస్తున్నాడా లేదా అని ప్రజలు సునిశితంగా గమనిస్తున్నారని అన్నారు.గెలిచిన తర్వాత ప్రవర్తనలో మార్పు వస్తే వచ్చేసారి ప్రజల తీర్పు వ్యతిరేకంగా ఉంటుందని గుర్తు చేశారు.ప్రతి నాయకుడు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు.నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల పట్టణ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాజగోపాల్ రెడ్డి గారిని శాలువతో



సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,స్థానిక కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ లు,మండల ముఖ్య నాయకులు,మున్సిపల్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ గురించి అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు



**భువనగిరి టౌన్ జూన్ 24 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం డ్రగ్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఈరోజు భువనగిరి పట్టణంలోని ఆటో కార్మికులతో డ్రగ్స్ నివారణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ సిబ్బంది మరియు జై భీమ్ ఆటో అసోసియేషన్ వాళ్లు పాల్గొనడం జరిగింది..

# పిట్టలగూడెం ఎంపీపీఎస్‌లో ఘనంగా అక్షరాభ్యాసం - విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ





**గుర్రంపోడు జూన్ 24 (వార్త వేకువ) :** గుర్రంపోడ్ మండల పరిధిలోని పిట్టలగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ అంబేద్కర్, గ్రామ సెక్రటరీ జగదీష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పాఠశాలలో కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి నరసింహ, ఉపాధ్యాయులు కె. నాగలక్ష్మి, పి. శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. నూతన పుస్తకాలు అందుకున్న విద్యార్థులు ఉత్సాహంగా కనిపించారు.

# మహిళల సాధికారతకు ఇందిరా మహిళా శక్తి పథకం దోహదం: బొంతు శ్రీదేవి యాదవ్

**చర్లపల్లిలో చీరల పంపిణీ కార్యక్రమం**

**- మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యలు.**



**కాప్రా, జూన్ 24 (వార్త వేకువ) :** మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మహిళా సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమంగా నిలుస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడిగ ప్రభు గౌడ్, కాలనీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్, ఆనంద్ రాజు గౌడ్, మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, భానుచందర్, సమ్మయ్య, లక్ష్మయ్య, గణేష్ గౌడ్, సదానందం, శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**మేడిపల్లి, జూన్ 24; (వార్త వేకువ) :** విద్యుత్ లైన్ల అత్యవసర నిర్వహణ, చెట్ల కొమ్మల నరికివేత పనుల కారణంగా గురువారం బోడుప్పల్ సబ్-స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో క్రింది సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోడుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ ఎన్. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమయం: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు వివేకానంద ఫీడర్ పరిధిలోని ప్రాంతాలు: మణికంఠ నగర్, వివేకానంద నగర్, శ్రీ లక్ష్మి నగర్, లెక్చరర్స్ కాలనీ, ఐ ఐ సి టి కాలనీ, భీమ్ రెడ్డి కాలనీ, అశోక్ నగర్, గ్రీన్ సిటీ కాలనీ, అనగాపురి కాలనీ. మారుతి నగర్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలు: యాదవ్ బస్తీ, సుభాష్ నగర్, ఎస్సీ బస్తీ, మానసాని కాలనీ, మణికంఠ నగర్, మారుతి నగర్, టెలిఫోన్ కాలనీ, యాదాద్రి కాలనీ, సిద్ధివినాయక చిత్తారి నగర్, శ్రీ సాయి ఎన్‌క్లేవ్.మధ్యాహ్నం 2:30 నుండి 3:30 వరకు బొల్లిగూడెం ఫీడర్ పరిధిలోని ప్రాంతాలు: బొల్లిగూడెం, అంజయ్య ఎన్‌క్లేవ్, అమ్మసాని వెంకట్ రెడ్డి నగర్, ఎస్ బి ఆర్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రాజలింగం కాలనీ ఫేజ్-1 ఫేజ్-2, సూరజ్ నగర్, మహాలక్ష్మి నగర్, బాలాజీ నగర్, లక్ష్మారెడ్డి నగర్.విద్యుత్ వినియోగదారులు ఈ కటింగ్ సమయాలను గమనించి, సిబ్బందికి సహకరించాలని తెలిపారు.

# మాదకద్రవ్యాల వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం క్షీణిస్తుంది

**చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్**

**అంగన్ వాడి టీచర్లకు డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కార్యక్రమం**



**చౌటుప్పల్,జూన్24 (వార్త వేకువ)** మాదకద్రవ్యాల వినియోగ వ్యక్తుల శారీరక మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబం సమాజం మరియు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూతుందని చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ అన్నారు. బుధ వారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరియు తల్లిదండ్రులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.పిల్లలలో చిన్న వయస్సు నుంచే మంచి అలవాట్లు పెంపొందించడం,అనుమానాస్పద కార్యకలాపాలు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ సందర్భంగా అందరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్ల కోసం ముగ్గుల పోటీలు కూడా నిర్వహించగా,వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలను అభినందించి,పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రోత్సహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సంబంధిత శాఖ అధికారులు,కౌన్సిలర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారం డివిజన్‌లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**మహిళల ఆనందోత్సాహాల మధ్య సంక్షేమ పథకం అమలు**



**నాగారం, జూన్ 24 (వార్త వేకువ) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నాగారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, మామిళ్ల నారాయణ కాలనీ పార్క్‌లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. చీరలను అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వారు అభినందించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరవేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# ఫుట్‌బాల్ లో మెరిసిన శ్రీ లక్ష్మీ హై స్కూల్ విద్యార్థులు

## అభినందించిన చైర్మన్ దీక్షిత్



**కర్నూలు :** ఆర్ఎస్ఐ నరసింహులు మెమోరియల్ అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానం కైవసం చేసుకున్న శ్రీ లక్ష్మీ హై స్కూల్ విద్యార్థులను పాఠశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ పి.దీక్షిత్ అభినందించారు.బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా ఈ మెమోరియల్ పోటీల్లో నా పాఠశాల విద్యార్థులు పాల్గొని మూడో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ ప్రశంసా పత్రాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతూ విజయపథంలో నడిపిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల కృషిని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని

# కర్నూల్ లో హైకోర్టు బెంచ్ త్వరగా ప్రకటించాలి

## జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి చంద్రుడు




**కర్నూలు :** కర్నూల్ లో హైకోర్టు బెంచ్ త్వరగా ప్రకటించాలి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి చంద్రుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమలోని జొన్నగిరి ప్రాంతానికి అభివృద్ధి నేపథ్యంలో బంగారు వ్యాపారరీత్యా ఏర్పాటు చేయడానికి వస్తున్న సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం విలేఖరి సమావేశంలో మాట్లాడుతూ బి చంద్రుడు కే ఓంకార్ టిడిపి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ కర్నూల్లో హైకోర్టు బ్రాంచ్ నేటి వరకు ప్రారంభం కాలేదని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నటువంటి న్యాయవాదులు ముఖ్యమంత్రి రాజకీయ పరిపాల పరిపక్వత కలిగినటువంటి అన్ని విషయాల పట్ల అవగాహన ఉండి దేశ రాజకీయాలలో కీలక పాత్ర వహిస్తున్నటువంటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఒక ప్రాంతంలో హైకోర్టు బెంచ్ అమలు చేయడంలో ఆలస్యం జరుగుటంవల్ల రాయలసీమలో న్యాయవాదులకు చాలా సమస్యలు ఉన్నప్పటికీ హైకోర్టు బెంచ్ విషయంలో త్వరగా ఏర్పాటు చేయించి ఆశిస్తున్నామని కర్నూలు జిల్లా న్యాయవాదులుగా ముఖ్యమంత్రి రాయలసీమ పర్యటన పట్ల విలేకరుల సమావేశం లో కలవడానికి అనుమతి నిరాకరించినందుకు గాను కనీసం విలేకరుల సమావేశ ద్వారా కర్నూలు జిల్లా న్యాయవాదుల యొక్క జిటిల్ల సమస్యను తక్షణమే కర్నూల్ లో హైకోర్టు బెంచ్ అమలయ్యే విధంగా చొరవ చూపాలని నేడు కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం కార్యాలయం నందు నిరసన ప్రకటించారు పై సమావేశంలో కే ఓంకార్ ఎస్ రాజేష్ బాబు ఎం సుబ్బయ్య కృష్ణమూర్తి నిత్యజీవన్రాజు ఎం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నగిరి బంగారు గనుల ప్రాజెక్టు ప్రారంభోత్సవం రాయలసీమ ప్రగతికి మైలురాయి

## కూటమి ప్రభుత్వ హయాంలో మళ్లీ 'రత్నాల సీమ'గా మారుతున్న రాయలసీమ.ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి.

**ఎమ్మిగనూరు :** కర్నూలు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జొన్నగిరి బంగారు గనుల ప్రాజెక్టును ప్రారంభించి,రెండో దశ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.దాదాపు రూ.500 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేసిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా ఏటా సుమారు 1,000 కిలోల బంగారం ఉత్పత్తి కానుండటం రాష్ట్ర మైనింగ్ రంగ చరిత్రలో ఒక కీలక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జిల్లా ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పారిశ్రామిక అభివృద్ధిపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ, కూటమి ప్రభుత్వ సమర్థ పాలన ఫలితంగానే జొన్నగిరి బంగారు గనుల ప్రాజెక్టు కార్యరూపం దాల్చిందని తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఈ ప్రాంతాన్ని మళ్లీ రత్నాల సీమగా తీర్చిదిద్దుతోందని అన్నారు.కూటమి ప్రభుత్వం ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తూనే, మరోవైపు పారిశ్రామిక మరియు మైనింగ్ రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.జొన్నగిరి బంగారు గనుల ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా గణనీయమైన ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాయలసీమ ప్రగతికి నూతన దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే కూటమి ప్రభుత్వానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

## 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

## పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

## మంత్రాలయంలోని రివేరా ఫంక్షన్ హాల్లో భద్రతా విధులపై దిశానిర్దేశం చేసిన ఎస్పీ

## నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్





**కర్నూలు :** మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి గురువారం 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి మంత్రాలయంలోని రివేరా ఫంక్షన్ హాల్లో నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం భద్రతా విధులపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు మరియు ఇతర కీలక ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా సుమారు 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని విధుల్లో నియమించినట్లు తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి , కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఉపేంద్ర బాబు , సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

## కర్నూలు జిల్లా ప్రజలకు ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## ఇచ్చిన హామీలను విస్మరించడం చాలా దారుణం

## సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సత్యన్న

**ఎమ్మిగనూరు :** కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, జిల్లా ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడం చాలా దారుణమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సత్యన్న అన్నారు. బుధవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐఎఫ్.టియు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు జిల్లా పర్యటన సందర్భంగా ఎన్నికల్లో జిల్లా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా జిల్లాలో పెండింగ్లో ఉన్నటువంటి నీటి ప్రాజెక్టులు రాజోలి బండ డైవర్షన్స్ స్కీం( ఆర్డీఎస్) కుడికాలువ, వేదావతి ప్రాజెక్టు, గుండ్రేవుల ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని, ఈ ప్రాంతం నుండి కరువు ,వలసలను నివారించాలని అన్నారు. అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు నేటి వరకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని, నిర్వాసితులకు నష్టపరిహారం నిధులను తక్షణమే అందజేయాలని తెలిపారు. ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్క్ , ఆదోని కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు, పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ, ఆలూరులో జింకల పార్క్, ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తిచేసి పున ప్రారంభం వంటి హామీలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనులను పూర్తి చేయకుండా విస్మరించడం దారుణమని అన్నారు. అలాగే మహిళలకు నెలకు 1500 రూపాయలు, యువతకు నిరుద్యోగ భృతి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అన్నిటిని నెరవేర్చాలని, అనంతరం జిల్లా పర్యటనలు చేయాలని అన్నారు. అంతేకానీ మాయ మాటలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుగ జిల్లా పర్యటన సరికాదని తెలిపారు. ఈ సమా వేశంలో ఐ. ఎఫ్.టి యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు, బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు జబ్బర్,నరసింహులు, లింగన్న, సోమన్న, యూసఫ్,వీరేష్,అంజిన్నయ్య,దేవరాజు,శీను తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబు నాయుడు ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం హామీ ఏమైనట్టు




**ఎమ్మిగనూరు :** 2023 లో యువగలం పాదయాత్రలో పశ్చిమ ప్రాంతం నిత్య వలసలు,కరువును చూసి చలించి పోయిన లోకేష్ఆర్డీఎస్ ఉసెత్తరేంటి 35 ప్రాజెక్టుల ప్రాధాన్యత క్యాలెండర్ లో ఆర్డీఎస్ పేరు లేకపోవడం దుర్మార్గం మంత్రాలయానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా పశ్చిమ ప్రాంతాల ప్రజలను మరోసారి మోసం చేయకుండా ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సోమప్ప సర్కిల్లో రాస్తారోకో:సిపిఐ 2024 ఎన్నికల సందర్భంగా పశ్చిమ ప్రాంతాలలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో మేము అధికారం లోకి వస్తే ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అంటూ, ఈనెల 25వ తేదీన మంత్రాలయానికి వస్తున్న సందర్భంగా చంద్రబాబుకు మరో మారు గుర్తుచేస్తూ బుధవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, అనంతరం సోమప్ప సర్కిల్ లో రాస్తారోకో చేపట్టడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పట్టణ కార్యదర్శి జి.రంగన్న, మంత్రాలయం సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా,తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో నిత్యం వలసలుకు, కరువుకు రైతంగ ఆత్మహత్యలకు నిలయంగా మారిందని ఈ ప్రాంతంలో కరువు వలసలు పోవాలంటే 70 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 4 టీఎంసీల ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేస్తే మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలతో పాటు బెలగల్,గూడూర్ వరకు 40 వేల ఎకరాలకు 2 పంటల పండించే సాగునీరు మరియు 125 గ్రామాలకు త్రాగునీరు ఏర్పడుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా కోటేకల్, చిన్నమర్రివీడు,కోసిగి, పెద్దకడు బూర్ ప్రాంతాలలో 1 టీఎంసీల గల రిజర్వాయర్ని ఏర్పాటు చేయడంతో పశ్చిమ ప్రాంతాల్లో కరువు, వలసలు, రైతాంగ ఆత్మహత్యలు నివారించువచ్చని వారు తెలిపారు. 2014 లో చంద్రబాబు ప్రభుత్వంలో ఆర్డీఎస్ కుడికల నిర్మాణానికి 1985.42 కోట్ల రూపాయలు కేటాయిస్తూ పనులు ప్రారంభించడం జరిగిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందనీ, మరల తిరిగి 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పశ్చిమ ప్రాంత ప్రజలకు ఈ సరైన చంద్రబాబు నాయుడు ఆర్డీఎస్ ను పూర్తి చేయగలనే విశ్వాసంతో కొండంత ఆశతో ఉన్నారని వారు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రభుత్వం 2029 నాటికి పూర్తిచేసే 35 ప్రాజెక్టుల ప్రాధాన్యత క్యాలెండర్ ను ప్రకటించడం జరిగిందని అందులో ఆర్డీఎస్ పేరు లేకపోవడంతో కూటమి ప్రభుత్వం మరోమారు పశ్చిమ ప్రాంతాల ప్రజలను నయవంచనకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ నాయుడు పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన యువ గళం పాదయాత్రలో ఆర్డీఎస్ పై ఇచ్చిన హామీని ప్రకారంగా తక్షణమే ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి నిధులు వెచ్చించి పనులు ప్రారంభించక పోతే ఈ ప్రాంత ప్రజలు మిమ్మల్ని క్షమించరు, పైగా రానున్న 2029 ఎన్నికలలో మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి దాదావలి,యోహాన,మద్దిలేటి నాయుడు, విరుపాక్షినాయుడు, మాలిక్,మల్లికార్జున గౌడ్,తిమ్మా గురుడు, వీరేష్, విజయేంద్ర, నరసింహులు, రఫిక్, నరసింహారెడ్డి,హుస్సేన్,సుంకన్న,ఖాజా,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి సర్వే చేయకపోతే చర్యలు తప్పవు

## ఓర్వకల్ తాహసిల్దార్ విద్యాసాగర్



**ఓర్వకల్ :** ఎన్నికల అధికారి జారీచేసిన సర్ సర్వే లో బిఎల్వోలు సంబంధిత అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేయకపోతే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ విద్యాసాగర్ హెచ్చరించారు బుధవారం మండలంలోని నన్నూరు గ్రామంలో జరుగుతున్న సర్ ఎన్నికల సర్వే ఆకస్మికంగా తనకి చేశారు తనిఖీల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లట్లేదని సచివాలయంలోనే చేస్తున్నట్లు ప్రజల నుండి తమకు ఫిర్యాదులు వచ్చాయని అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు బిఎల్వోలు సంబంధిత అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితా పరిశీలించి నమోదు చేసి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షర్మిల రెడ్డి విఆర్వో మోహన్ విలువలు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు కురువ సంఘం ఏకగ్రీవం ఎన్నిక

## కురువ సంఘం మండల అధ్యక్షులుగా జీకే నాగరాజ్ ఎన్నిక



**ఓర్వకల్లు :** మండల కురువ సంఘం బుధవారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు గౌరవ అధ్యక్షులుగా అల్లస్వామి మండల అధ్యక్షులుగా జీకే నాగరాజు సలహాదారులుగా పెద్ద గిడ్డయ్య కురువ జయన్న ఉపాధ్యక్షులుగా రామ గోవిందు రాజు ప్రెసిడెంట్ గా ఎంబాయ్ మద్దయ్య ప్రధాన కార్యదర్శిగా హరీష్ ట్రెజరర్ గా మధు కృష్ణ సెక్రెటరీగా అంకన్న సహాయ కార్యదర్శిగా సురేషు రవి నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పంటలను కాపాడుకునేందుకు రైతుల తంటాలు



**వెల్దుర్తి :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో వర్షాధారమ్మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూన్న రైతుల పరిస్థితి చాల దారుణంగా వుంది. విత్తనం విత్తిన నాటినుండి పదహైదు రోజు లుగా వాన రాకపోవడంతో రైతులు మొలిచి మొలవని పంటలు వాడు పడుతుం డడంతో సరైన దిగుమతి రాదని రైతులు పంటలని పాసేస్తు న్నారు. రైతులకు సేద్యము విత్తనాలు విత్తడానికైనా ఖర్చు పూర్తిగా నష్టపోయారు. వర్షం పడితే మరోసారి విత్తనాలు విత్తడానికి ఆశగా ఎదురు చూస్తున్నారు . కొందరు రైతులు వేసిన పంటనే కాపాడుకోవడానికి బిందెలతో నీళ్లను తమ పంటపై చిలకరిస్తూ అతికష్టం మీద పంటను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేస్తూన్న రైతులకు అప్పులు, కష్టాలు, కన్నీల్లే లాభం గా మిగులు తున్నాయని, ఈ సంవత్సరం కరువు బారిన రైతులు పడే అవకాశం ఉందని, రైతులకు నెల, నెల ఐదువేల రూపాయలు పింఛను ఇవ్వాలని హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ తో పాటు పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్..!



**గోనెగండ్ల :** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో వైసీపీకి చెందిన పెద్ద కౌలుట్లయ్య, చిన్న కౌలుట్లయ్య, పెద్ద కేశన్న, చిన్న కేశన్న కుటుంబాలకు చెందిన 50 మంది టీడీపీ కండువా కప్పుకున్నారు.కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి భారీ గజమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నగిరిలో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో సీఎంతో పాటు పాల్గొన్న మంత్రి టీజీ భరత్ గుప్తా







**కర్నూలు :** గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసేందుకు కర్నూల్ జిల్లా జొన్నగిరికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా హెలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గోల్డ్ మైనింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలకు, యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని సీఎంతో కలిసి మంత్రి సందర్శించారు. అనంతరం ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండవ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు.

# హిందూ ముస్లింలు కలిసి మెలిసి మొహర్రం పండుగను జరుపుకోవాలి

## డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు :** మొహర్రం పండుగ సందర్భంగా పేద ముస్లిం మహిళలకు డాక్టర్. శంకర్ శర్మ చీరలను పంపిణీ చేశారు. నగరంలోని గాయత్రీ ఎస్టేట్ లోని జై గురుదత్త పాలీ క్లినిక్ లో నిర్వహించిన ఈకార్యక్రమంలో డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ అన్ని పండుగలను కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకోవాలని కోరారు. భిన్న మతాలు, భిన్న సంస్కృతులు ఉండి అందరూ కలిసి మోలిసి ఎలా ఉన్నారో అని ప్రపంచ దేశాలు భారతదేశం యొక్క గొప్ప తనాన్ని కొనియాడుతున్నారని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. మతాలు వేరైనా అందరూ సోదరభావంతో ఉండాలన్నారు. పేద ప్రజలకు తనవంతు సహాయం చేశానని ఇలాంటి కార్యక్రమాలు తన వంతుగా భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తానన్నారు. మొహర్రం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు.

# రౌడీషీట్ లేకుంటే నేనూ లీడరే

**బల్దియా ఎన్నికలపైనే అందరి దృష్టి**

**పోలీసులు, రాజకీయ నేతలను ఆశ్రయిస్తున్న నేరస్థులు**

**రౌడీషీట్‌ను తొలగించుకునేందుకు నానాతంటాలు**

**రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ కోసం వ్యూహాలు**

**తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యువతను చేరదీస్తున్న తీరు**




డబ్బులకు ఇబ్బంది లేదు. లోకల్ పలుకుబడి ఉండటంతో రాజకీయంగా వెలిగి పోవాలని ఆశ పుడుతోంది. అయితే అడ్డంకులుగా వెంటాడుతున్న పాత కేసులు స్థానికంగా రౌడీషీటర్ అనే పేరుతో తీవ్రంగా వేధిస్తోంది. త్వరలోనే హైదరాబాద్‌లోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో బల్దియా ఎన్నికలనే ప్రచారంతో సీటు తెచ్చుకొని కార్పొరేటర్‌గా గెలవాలని ఎంతో మంది ఆశగా చూస్తున్నారు. పాత కేసులు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీటర్‌గా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కొందరు ఆ పేరును తొలగించుకునేందుకు నానాతంటాలు పడాల్సి వస్తోంది. పోలీసు అధికారులు, రాజకీయ నేతలను సంప్రదించి తమపై ఉన్న షీట్ ఎలాగైనా తొలగించేలా చూడాలని బేరసారాలు ఆడుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. మరికొందరు రౌడీషీట్ తొలగించుకునేందుకు ఏకంగా కోర్టులనే ఆశ్రయిస్తున్నారు.రాజేంద్రనగర్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ఓ వ్యక్తికి గుర్తింపు ఉంది. కుల, మత బేధాల్లేకుండా తనవద్దకు వచ్చిన వారికి ఫండ్స్ ఇస్తుంటాడు. ఎప్పటినుంచో ప్రజాప్రతినిధిగా గెలవాలని అతనికి ఎప్పటినుంచో కోరిక. కానీ ఆయనపై పోలీసు కేసులున్నాయి. గతంలో జరిగిన పలు గొడవల్లో నేరుగా ప్రమేయం ఉండటంతో పండగలు, ఉత్సవాల సమయంలో పోలీసులు అతడిని బైండోవర్ చేస్తుంటారు. తనపై ఉన్న హిస్టరీ షీట్ తొలగించాలని ఇటీవల ఓ రాజకీయ నాయకుడిని ప్రాధేయపడుతున్నాడు.పాతబస్తీ పరిధిలో ఒక నాయకుడు నెల రోజుల నుంచి 20 మందిని వెంటేసుకుని తిరుగుతూ పోషిస్తున్నాడు. వారికి భోజనం, వాహనాలకు పెట్రోల్, డీజీల్ వంటివన్నీ సమకూరుస్తూ ఖర్చులు భరిస్తున్నాడు. అక్రమంగా డబ్బు వసూలు చేసి, సేవా కార్యక్రమాల ముసుగులో మోసాలకు పాల్పడిన ఘరానా మాయగాడు రెండు పార్టీలు తనకే కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తాయని లోకల్‌గా ప్రచారం చేసుకుంటున్నాడు.సికింద్రాబాద్ పరిధిలో ఒక వ్యాపారి తనపై ఉన్న పాత కేసు నుంచి బయట పడేయాలంటూ ఓ పోలీసు ఉన్నతాధికారిని ఆశ్రయించాడు.గోల్కొండ జోన్‌పరిధిలో ఓ చోటా నేత ఓటర్లను ఆకట్టుకునేందుకు 30 నుంచి 40 మందిని వెంటేసుకొని తిరుగుతున్నాడు. వీరి కోసం ఇంటి వద్ద ప్రత్యేకంగా కిచెన్ సైతం ఏర్పాటు చేశాడు. భోజనాలు వంటివన్నీ పెడుతున్నాడు.ఈ ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగొచ్చనే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో భాగ్యనగరంలోని పలువురు ఆశావహులు అప్రమత్తమయ్యారు. ముందుగానే తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యూత్‌ను దగ్గరకు చేరదీస్తున్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు కార్యక్రమాలకు పిలుపు లేకున్నా, అతిథులుగా వెళ్తున్నారని ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కొత్తగా సోషల్ మీడియాలో ఖాతాలు తెరచి స్థానిక సమస్యలను విపరీతంగా పోస్ట్ చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల దృష్టిలో పడితే టికెట్ వస్తుందని, స్థానికులను ప్రసన్నం చేసుకుంటే కార్పొరేటర్‌గా సునాయసకంగా గెలుస్తామనే ధీమాతో కొందరు చేస్తున్న ఆర్భాటం చర్చనీయాంశంగా మారింది. జీహెచ్‌ఎంసీ ఎన్నికలను అక్టోబరు, నవంబరు నెలలో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకోసమే ఇటీవల నగరానికి నలువైపులా మెరుపు వేగంతో శంకుస్థాపనలు అభివృద్ధి పనులు చేశారనే చర్చ నడుస్తోంది.సర్ పేరుతో జరగనున్న ఓటరు సవరణ కార్యక్రమం అక్టోబరు రెండో వారంతో ముగియనుంది. దీంతో ఆ ఓటరు జాబితా ఆధారంగా అదే నెలలో కొత్తగా ఏర్పడిన డివిజన్లకు పోలింగ్ సెంటర్లను నిర్ణయిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే రిపోర్టుల ఆధారంగా డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఆ రెండు ప్రక్రియలు పూర్తవగానే నవంబరులో ఎన్నికల ప్రకటన జారీ అవుతుందని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.

# నల్గొండలో ఫ్యామిలీ హత్యకేసులో వీడని మిస్టరీ

**అసలు ఆ రాత్రి ఏం జరిగింది**

**పోలీసులకు సవాల్‌గా మారిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురి హత్య కేసు**

**ఇంటికి సమీపంలో సీసీటీవీ కెమెరాలు, కాల్ డేటా విశ్లేషిస్తున్న పోలీసులు**

**పలు కోణాల్లో దర్యాప్తు**





రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లాలోని సాగర్ రోడ్డు పరిధిలో తెలంగాణ కాలనీలో నలుగురు కుటుంబ సభ్యుల దారుణ హత్య ఉదంతం మిస్టరీ వీడటం లేదు. సోమవారం వెలుగులోకి వచ్చిన ఈ మర్డర్‌కు సంబంధించిన ఆనవాళ్లను సేకరించడం పోలీసులకు సవాల్‌గా మారింది. మహ్మద్ సుల్తాన్ (45), అతని భార్య హసీనా(38), కుమారుడు ముజామిల్(19), కుమార్తె అఫోరా(14)లది హత్యే అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఫోరెన్సిక్, పోలీసు అధికారులు హత్యలు జరిగిన నివాసానికి మంగళవారం వెళ్లి కీలక ఆధారాలు సేకరించారు. అనంతరం జనరల్ ఆసుపత్రిలో సంబంధిత మృతదేహాలకు శవపరీక్షలు నిర్వహించి బంధువులకు అప్పగించారు.ఈ నెల 19వ తేదీన(శుక్రవారం) సుల్తాన్ తన బ్యాగుల వ్యాపారం ముగించుకుని రాత్రి ఇంటికి చేరుకున్నాడు. అదేరోజు టీచరుగా పనిచేస్తున్న హసీనా తన కుమార్తె అఫోరాతో కలిసి బడికి వచ్చి వెళ్లిందని పాఠశాల నిర్వాహకులు చెబుతున్నారు. ముజామిల్ రాత్రి 10 గంటల వరకు షాప్‌లో పనిచేసి ఇంటికి వచ్చాడు. ఆ రోజు రాత్రి 11 గంటల నుంచి 20వ తేదీ ఉదయం 4 గంటల మధ్య ఆ ఇంట్లో ఏం జరిగిందనే విషయం మాత్రం అంతు చిక్కట్లేదు. అయితే ఆ అర్ధరాత్రి ఆ ఇంటి నుంచి పెద్దఎత్తున బచావ్ బచావ్ అనే హాహాకారాలు వినిపించాయని స్థానికులు చెబుతున్నారు. ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు ఆయుధాలతో నలుగురిపై విచక్షణరహితంగా దాడిచేసిన గాయాలున్నాయని డాక్టర్లు తెలిపారు. నలుగురిని అంతమొందించిన అనంతరం వారిపై చద్దర్లను కప్పారు. ఇంట్లోకి ఎవరూ రాకుండా గేట్‌కు లాక్ వేశారు. మృతదేహాలు కుళ్లిపోయినట్లయితే ఆధారాలు సేకరించడం పోలీసులకు కష్టసాధ్యమైన పని. అందుకే దుండగులు ఈవిధంగా వ్యవహరిoచినట్లు తెలుస్తోంది.సుల్తాన్ ఇంట్లో రెండు నెలల క్రితం జరిగిన చోరీ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిరేకల్‌కు చెందిన హసీనాకు వారసత్వంగా ఆమె తల్లిదండ్రులు ఇక్కడ ఇంటి స్థలాన్ని ఇచ్చారని ఆమె కష్టార్జితంతోనే రెండేళ్ల క్రితం ఈ ఇంటిని నిర్మించుకున్నారని..నల్గొండ పాతబస్తీకి చెందిన సుల్తాన్ మొదటి భార్య చనిపోవడంతో హసీనాను వివాహం చేసుకుని ఆమె నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నారని, పిల్లలిద్దరూ మొదటి భార్య పిల్లలని స్థానికులు తెలిపారు. ఈ నెల మొదటి వారంలో ఈ నలుగురు మిర్యాలగూడ, భువనగిరిలో జరిగిన బంధువుల పెళ్లి వేడుకకు వెళ్లి వచ్చారని అప్పటినుంచి ఈ కుటుంబంలో గొడవలు పెరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ హత్యలకు గల కారణాలపై ఏఎస్పీ రమేశ్, డీఎస్పీ శివరాంరెడ్డితో పాటు డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం బృందాలుగా ఏర్పడి విచారణ చేస్తున్నారు. ఇంటి సమీప సీసీ కెమెరాలు, నలుగురి కాల్స్ డేటాను పోలీసులు విశ్లేషిస్తున్నారు. పోలీసులు ఇల్లంతా పరిశీలించగా బీరువా తెరిచి ఉంది. సామాన్లు చిందర వందరగా ఎక్కడివక్కడ పడున్నాయి. అయితే గతంలో ఒకసారి వీరి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు సమాచారం. ఈ విషయంపై గతంలో నల్గొండ వన్‌టౌన్‌లో ఫిర్యాదు అందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో రెండోసారి కూడా దుండగులు ఇంట్లోకి వచ్చి పదునైన ఆయుధాలతో వీరిని హతమార్చినట్లు తెలుస్తోంది. అలాగే ఇంట్లో ఉన్న సొమ్ముతో పారిపోయినట్లు సమాచారం.వీరికి పాత కక్షలు ఏవైనా ఉన్నాయా అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి వరకు ప్రకాశం బజార్‌లోని ఏసీ మెకానిక్ షాప్‌లో ముజామిల్ విధులు నిర్వహించినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది.

# ఏసీబీ వలలో ఆబ్కారీ ఎస్పీ మల్లారెడ్డి

**రూ.3 కోట్ల విలువైన ఆస్తులు గుర్తింపు**

**నిజామాబాద్ ప్రగతినగర్‌లోని ఎక్సైజ్ ఎస్పీ మల్లారెడ్డి**

**ఇంట్లో ఏసీబీ సోదాలు**

**మచ్చబొల్లారంలోని ఇంట్లోనూ తనిఖీలు**

**రూ.3 కోట్లు విలువ చేసే ఆస్తులు గుర్తింపు**

**రెండు లాకర్లను తెరవాల్సి ఉందన్న అధికారులు**



అక్రమార్కుల ఆట కట్టించడంలో తెలంగాణ ఏసీబీ దూకుడు కొనసాగుతోంది. ఈ నెలలో ఇప్పటికే లంచం తీసుకుంటున్న ఏడుగురు ప్రభుత్వ ఉద్యోగులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోగా మరో నలుగురిని ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ చేశారు. తాజాగా నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డి మంగళవారం ఏసీబీ అధికారులకు చిక్కారు.మల్లారెడ్డి అక్రమార్జనపై ఫిర్యాదులు రావడంతో కొద్దిరోజులుగా గట్టి నిఘా ఉంచిన ఏసీబీ అధికారులు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 11 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు. నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ నేతృత్వంలో చేపట్టిన ఈ సోదాల్లో లెక్కచెప్పని సుమారు రూ.3 కోట్ల విలువైన స్థిర, చరాస్తుల్ని గుర్తించారు. స్థిరాస్తుల జాబితాలో నాలుగు నివాస సముదాయాలు, ఒక వాణిజ్య సముదాయం, 8 ఓపెన్ ప్లాట్లు, 10.23 ఎకరాల వ్యవసాయ భూములున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ విలువ ప్రకారమే ఇంత మొత్తం కాగా బహిరంగ మార్కెట్‌లో ఆస్తుల విలువ భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.కుటుంబ సభ్యుల పేరిట మూడు లాకర్లు : ఇవేకాకుండా మల్లారెడ్డికి హైదరాబాద్ అల్వాల్‌లోని ఆయన ఇంట్లో రూ.3.31 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడంతోపాటు బ్యాంకు అకౌంట్లలో రూ.50 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు ఒక ఎస్‌యూవీ కారు, స్కూటర్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం తొలుత నిజామాబాద్‌లో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు హైదరాబాద్ అల్వాల్ ఇంటికి తీసుకొచ్చి విచారణ చేశారు. ఈ క్రమంలో మల్లారెడ్డి భార్య, కుటుంబసభ్యుల పేరిట మూడు బ్యాంకు లాకర్లున్నట్లు గుర్తించారు. ఒకట్రెండు రోజుల్లో వాటిని కూడా తెరిచి చూడనున్నారు.సుదీర్ఘకాలం రాయలసీమలో విధులు : సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన మల్లారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ చదువు పూర్తి చేసిన అనంతరం 1995లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో సీఐగా విధుల్లో చేరారు. సుదీర్ఘకాలం ఏపీ రాయలసీమలోని అనంతపురం, కర్నూలు జిల్లాల్లో విధులు నిర్వర్తించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం అంటే ఏడేళ్ల క్రితం తెలంగాణకు వచ్చారు. తొలుత వికారాబాద్‌లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేసి 2022లో ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ప్రమోషన్‌పై నిజామాబాద్‌కు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఇక్కడే పనిచేస్తూ మంగళవారం అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఈ సందర్భంగా నర్సాయపల్లిలోనూ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అన్నిచోట్లా సోదాలు పూర్తయిన అనంతరం మల్లారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.“ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో మల్లారెడ్డి వద్ద రూ.3 కోట్లు విలువైన ఆస్తులను గుర్తించాం. అల్వాల్‌లోని ఆయన నివాసంలో రూ.3 లక్షలు స్వాధీనం చేసుకున్నాం. నిజామాబాద్, సిద్దిపేటతో పాటు హైదరాబాద్‌లో ఇల్లు, ప్లాట్లు గుర్తించాం. బ్యాంకు లాకర్లను గుర్తించి వాటిని తెరిస్తే ఆయనకు సంబంధించిన మరిన్ని ఆస్తుల వివరాలు తెలుస్తాయి. ఆయన ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నాం. మల్లారెడ్డిని అరెస్టు చేశాం. అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తాం”

# ‘భారతీయురాలిగానే చనిపోవాలి’

**అమెరికా పౌరసత్వాన్ని వదులుకున్న 94 ఏళ్ల బామ్మ**

**94 ఏళ్ల వయసులోనూ స్వదేశంపై ప్రేమ**

**అమెరికా పౌరసత్వాన్ని వదులుకుని మళ్లీ భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న కొండ్రుగుంట మహాలక్ష్మమ్మ**

**దరఖాస్తుపై విచారణ జరిపిన కలెక్టర్ వినోద్‌కుమార్**



భారతదేశంలో పుట్టి చదువు, ఉపాధి, ఉద్యోగం కోసం ఇతర దేశాల్లో స్థిరపడిన వారిని ప్రవాసులుగా పేర్కొంటారు. విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులకు పుట్టిన సంతానాన్ని కూడా ప్రవాస భారతీయులుగానే పరిగణిస్తారు. దేశాభివృద్ధిలో వీరి పాత్ర ఎనలేనిది. ఆమె ఒకప్పుడు భారతీయ పౌరురాలు. భర్త మరణం తర్వాత అమెరికా వెళ్లారు. అక్కడ పౌరసత్వం పొందారు. అయినా మాతృదేశం పట్ల మమకారంతో తిరిగి ఇండియాకు వచ్చారు. భారతీయురాలిగా మరణించాలని ఇక్కడి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. పుట్టిన గడ్డపై తుది శ్వాస విడవాలన్నది ఆ వృద్ధురాలి కోరిక. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో భారత పౌరసత్వం కోసం నమోదైన దరఖాస్తుపై జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మంగళవారం నాడు విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా 94 ఏళ్ల ప్రవాసాంధ్రురాలు కొండ్రగుంట మహాలక్ష్మమ్మ ‘కలెక్టర్ గారూ తొమ్మిదిన్నర పదుల వయసుకు చేరువవుతున్నాను. భారతీయురాలిగా జన్మభూమిలో కన్నుమూయాలి. నా అంత్యక్రియలు స్వగ్రామంలోనే జరగాలన్నది నా చివరి కోరిక. అందుకే భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఇందుకోసం అమెరికా పౌరసత్వాన్ని వదులుకున్నా సాధ్యమైనంత త్వరగా పౌరసత్వం ఇప్పించండి’ అంటూ కలెక్టర్‌కు ఆమె విజ్ఞప్తి చేసింది.బాపట్ల జిల్లా చినగంజాం మండలం చింతగుంపల గ్రామానికి చెందిన కొండ్రగుంట మహాలక్ష్మమ్మ భర్త నాగభూషణం చనిపోయారు. భర్త మరణం తర్వాత ఆమె అమెరికాలోని వర్జీనియా పీటర్స్‌బర్గ్‌లో స్థిరపడ్డ ప్రముఖ క్యాన్సర్ వైద్యుడైన తన కుమారుడు బుచ్చయ్య చౌదరి వద్దకు వెళ్లారు. ఈ క్రమంలోనే 2000 జులై 27న మహాలక్ష్మమ్మ అమెరికా పౌరసత్వం పొందారు. పౌరసత్వం వచ్చిన తర్వాత 18 సంవత్సరాలు అక్కడే ఉన్నారు.మహాలక్ష్మమ్మ 2018లో కుటుంబంతో కలిసి స్వగ్రామం చింతగుంపలకు వచ్చారు. ఆమె కుమారుడు కొండ్రగుంట బుచ్చయ్య చౌదరి మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ వైద్య కళాశాల డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మహాలక్ష్మమ్మ చింతగుంపలలో నివసిస్తున్నారు. భారత పౌరురాలిగా చివరి శ్వాస సొంతూరులోనే తీసుకోవాలన్నది ఆమె కోరిక. ఈ క్రమంలోనే తిరిగి భారత పౌరసత్వం పొందడానికి ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు.భారత చట్ట ప్రకారం మహాలక్ష్మమ్మకు తిరిగి పౌరసత్వం కల్పించడానికి నమోదైన దరఖాస్తును కలెక్టరేట్‌లో మంగళవారం నాడు కలెక్టర్ వినోద్‌కుమార్ పరిశీలించి విచారణ జరిపారు. విచారణకు హాజరైన మహాలక్ష్మమ్మ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తానని చట్టానికి లోబడి ఉంటానని కలెక్టర్ వద్ద ఒప్పంద వాగ్దానం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తనకు స్వదేశంలో జీవించడానికి చట్ట ప్రకారం హక్కు కల్పించాలని విన్నవించారు. ఆమె వెంట కుమారుడు బుచ్చయ్య చౌదరి ఉన్నారు.దీనిపై కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందిస్తూ విచారణ పూర్తిచేసి అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి నివేదిక పంపిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి నివేదిక వెళ్తుందని చెప్పారు. భారత ప్రభుత్వం నుంచి త్వరలో మహాలక్ష్మమ్మకు పౌరసత్వం వస్తుందని వివరించారు.

# కాలగర్భంలో చరిత్ర ఆనవాళ్లు

**కాపాడాలంటున్న స్థానికులు**

**పొలాల్లో పడి ఉన్న పురాతన శిలలు**

**దయనీయ స్థితిలో విఘ్నేశ్వరుడు, అమ్మవారు, ఆంజనేయస్వామి విగ్రహాలు**



భవిష్యత్ తరాలకు చరిత్రని చూపించడానికి పురాతన శిల్పసంపద దోహదపడుతుంది. దాని ద్వారా వేల ఏళ్ల నాటి జీవన విధానాలు, సంస్కృతి సంప్రదాయాలు కొత్త తరాలకు తెలుస్తాయి. అలనాటి అద్భుత కళా సంపద గురించి బోధపడుతుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో చారిత్రక నిర్మాణాలు, కట్టడాలు ఉన్నప్పటికీ కొన్ని చోట్ల ఆ వారసత్వ సంపద మట్టిపాలవుతుంది. నిర్వహణ లోపంతో కొన్ని కనుమరుగవుతున్న ఘటనలు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో గుప్తనిధుల పేరుతో తవ్వకాలు జరిపి నాశనం చేస్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో బ్రహ్మంగారిమఠం సమీపంలోని కొత్తపల్లి గ్రామ శివారులో పురాతన శిలా సంపద బయటపడింది.చెక్‌డ్యామ్ పనుల కోసం తవ్వకాలు చేస్తుండగా కాలగర్భంలో కలిసిపోతున్న చరిత్ర ఆనవాళ్లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రాజులు ఏలిన కాలంలో భక్తజనంతో కళకళలాడిన ఆలయాలు కాలక్రమేణా భూస్థాపితమై, పూజలందుకున్న దేవతామూర్తులు నేడు పొలాల్లో చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కొత్తపల్లి సమీపంలో చెక్‌డ్యామ్ పనుల కోసం తవ్వకాలు జరుపుతుండగా అపురూపమైన విగ్రహాలు బయటపడ్డాయి. మరికొన్ని విగ్రహాలు వ్యవసాయ పొలాల్లో చెల్లాచెదురుగా పడి కనిపించాయి. విఘ్నేశ్వరుడు, అమ్మవారు, ఆంజనేయస్వామి విగ్రహాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దయ నీయ స్థితిలో ఉన్నాయి.రాజులు పోయారు, రాజ్యాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఆదరణ కొరవడటంతో ఒక్కప్పుడు వైభవోపేతంగా వెలుగొందిన ఆలయాలు నేడు బిక్కుబిక్కుమంటూ శిథిలావస్థకు చేరుకున్నాయి. పురావస్తు శాఖ ఈ ప్రాంతంలో సమగ్ర సర్వే చేపడితే మరుగునపడిన చరిత్రకు, ఆలయాల వైభవానికి తిరిగి వెలుగు వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని చారిత్రక సంపద కాలగర్భంలో కలిసిపోతోంది. ఆలయాలు, దేవతా విగ్రహాలను పట్టించుకునేవారు కరవయ్యారు. అధికారులు, పురావస్తు శాఖ వారు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. అక్కడ తెలుగులో లిఖించిన శిలాశాసనం ధ్వంసమైపోతోంది. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చారిత్రక సంపదను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లో కొత్త 'షార్ట్ కట్' రోడ్లు!

రియల్ ఎస్టేట్ లో తర్వాతి హాట్ స్పాట్స్ ఇవే!భాగ్యనగరం హైదరాబాద్‌శరవేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక భారీ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఔటర్ రింగ్ రోడ్ , మూసీ కారిడార్‌ను కలుపుతూ 7 కొత్త లింక్ రోడ్లను నిర్మించనున్నారు. ఏయే ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది ముఖ్యంగా బుద్వేల్, కొత్తవాల్‌గూడ, , గండిపేట వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు ఈ కొత్త రోడ్లు వరంగా మారనున్నాయి. ఈ ప్రాంతాల్లో ఇప్పటికే అనేక భారీ ఎవీణూ లేఅవుట్లు , రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. కొత్త రోడ్ల వల్ల ఈ ప్రాంతాల నుండి సిటీ లోపలికి లేదా విమానాశ్రయానికి వెళ్లడం చాలా సులభం అవుతుంది. ప్రతిపాదిత 7 కొత్త రోడ్లు ఇవే.. ప్రభుత్వం సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ కింది రూట్లలో రోడ్లు రాబోతున్నాయి.. ఒస్మాన్ సాగర్ నుండి నార్సింగి: 5.4 కిలోమీటర్లు (30 మీటర్ల వెడల్పు) ఒస్మాన్ సాగర్ నుండి సర్వీస్ రోడ్: 2.3 కిలోమీటర్లు కిస్మత్‌పూర్ బ్రిడ్జ్ నుండి బుద్వేల్ లేఅవుట్: 1.1 కిలోమీటర్లు బుద్వేల్ లేఅవుట్ నుండి శివమ్ రోడ్: 3.5 కిలోమీటర్లు రాజేంద్రనగర్ పోలీస్ క్వార్టర్స్ నుండి ఎయిర్‌పోర్ట్ రోడ్ (శంషాబాద్): 5 కిలోమీటర్లు కిస్మత్‌పూర్ బ్రిడ్జ నుండి బుద్వేల్ లేఅవుట్ : 3 కిలోమీటర్లు ఇస్తానా విల్లాస్ నుండి గండిపేట రోడ్: 1.2 కిలోమీటర్లు రియల్ ఎస్టేట్‌పై ప్రభావం సాధారణంగా ఎక్కడైతే కనెక్టివిటీ పెరుగుతుందో, అక్కడ భూముల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఈ 7 కొత్త రోడ్ల వల్ల గండిపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎఎవతీఝఝఎ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత పుంజుకోనుంది. కొత్తగా ఇల్లు లేదా ప్లాట్లు కొనాలనుకునే వారికి ఇవి హాట్ స్పాట్‌లుగా మారనున్నాయి.



ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్ నుండి నగరం లోపలికి రావాలంటే కొన్ని ప్రధాన జంక్షన్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ 7 లింక్ రోడ్లు "షార్ట్ కట్" మార్గాలుగా పనిచేస్తాయి. దీనివల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ఇంధనం కూడా ఆదా అవుతుంది. 2047 నాటి ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్లను డిజైన్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా రాబోతున్న ఈ మౌలిక సదుపాయాలు హైదరాబాద్ భవిష్యత్తును మార్చబోతున్నాయి. ఈ ప్రాజెక్టు కేవలం ఏడు రహదారుల నిర్మాణం మాత్రమే కాదు, ఇది హైదరాబాద్ నగరం వెలుపలి వైపు ఏ విధంగా విస్తరించబోతోంది అనే దానికి ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్. సాధారణంగా మెట్రో నగరాల్లో రింగ్ రోడ్లు అభివృద్ధి చెందాక, నగరం లోపలి భాగాలకు, రింగ్ రోడ్డుకు మధ్య కనెక్టివిటీ లేక ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఈ గ్యాప్‌ను భర్తీ చేయడమే ఈ 7 లింక్ రోడ్ల ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ పునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారులు రాబోతుండటం వల్ల, మూసీ పరివాహక ప్రాంతం అర్బన్ హబ్‌గా మారే అవకాశం ఉంది. 2047 నాటి ట్రాఫిక్ అంచనాలను దృష్టిలో ఉంచుకుని, 100 నుండి 120 అడుగుల వెడల్పుతో ఈ రోడ్లను రూపొందిస్తుండటం భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ఉంది.

# హైదరాబాద్ ఎండలు ప్రాణాలు కాపాడుకోవడానికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



హైదరాబాద్‌ను భానుడు భయపెడుతున్నాడు. నగరంలో ఎండలు మండిపోతుండటంతో వాతావరణ శాఖ ఏప్రిల్ 16 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నగరం అంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నీరు, విద్యుత్ వినియోగంపై తీవ్ర ఒత్తిడి పడనుండటంతో నగరవాసులు, బిల్డర్లు అప్రమత్తమవుతున్నారు. ఈ సవాల్‌తో కూడిన వారంలో నిత్యావసర వనరుల కొరత రాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా ఉప్పల్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఎండ ప్రభావం అప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ల నుంచి జలమండలి పోర్టల్ ద్వారా వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ భారీగా పెరిగాయి. నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు అనవసర వినియోగంపై ఆంక్షలు విధిస్తున్నాయి. ప్రతి ఇంటికీ కనీస అవసరాలకు సరిపడా నీరు అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఎండలు: నీటి పొదుపు ఇలా..సాయంత్రం వేళ నీటి కొరత రాకుండా ఉండాలంటే అద్దెదారులు, యజమానులు నీటిని నిల్వ చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అటు బిల్డర్లు కూడా మధ్యాహ్నం ఎండ నుంచి కార్మికులను రక్షించేందుకు పని వేళల్లో మార్పులు చేస్తున్నారు. చాలా చోట్ల మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు పనులను నిలిపివేస్తున్నారు. ఇలాంటి చిన్న చిన్న మార్పులు కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పనులు సురక్షితంగా సాగేలా చేస్తాయి. యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?విద్యుత్ వినియోగం.. జాగ్రత్తలు ఇవే!ఎండల ధాటికి ఏసీల వాడకం పెరగడంతో విద్యుత్ డిమాండ్ అమాంతం పెరుగుతోంది. పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఉండాలంటే ఏసీలను 24 డిగ్రీల వద్ద సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, లోడ్‌ను తట్టుకునేలా వైరింగ్ వ్యవస్థ ఉందో లేదో యజమానులు ఒకసారి చెక్ చేసుకోవాలి. సరైన మెయింటెనెన్స్ ఉంటేనే వేసవిలో తరచూ వచ్చే పవర్ కట్స్ సమస్య నుంచి తప్పించుకోవచ్చు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తగినంత నీరు తాగుతూ ఇంట్లోనే ఉండటం సురక్షితం. ఎప్పటికప్పుడు వాతావరణ అప్‌డేట్స్ గమనిస్తూ, అధికారులు ఇచ్చే ఆరోగ్య సూచనలను పాటించాలి. ఈ ఆరెంజ్ అలర్ట్ సమయంలో నగరవాసుల సహకారం ఎంతో కీలకం. ముందస్తుగా సిద్ధమైతేనే ఉష్ణోగ్రతలు తగ్గే వరకు ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# బెంగళూరులో రూ. 500తో రోజంతా గడపడం సాధ్యమేనా

## ఈ యువతి ఏం చేసిందో చూడండి!

భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ అడుగు పెడితే చాలు.. క్యాబ్ చార్జీల దగ్గర నుంచి హోటల్ బిల్లుల వరకు అన్నీ చుక్కలు చూపిస్తుంటాయి. సామాన్యుడు ఇక్కడ సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదనేది అందరి మాట. అయితే, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియాంక మొండల్ అనే యువతి ఈ అంచనాలను తిరగరాసింది. కేవలం 500 రూపాయల బడ్జెట్‌తో గార్డెన్ సిటీలో ఒక రోజంతా గడపగలమా? అనే ఆసక్తికరమైన ప్రయోగాన్ని చేసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తక్కువతో మొదలై.. మెట్రోతో సాగి..ప్రియాంక తన రోజును చాలా సింపుల్‌గా ప్రారంభించింది. ఉదయం టిఫిన్ కోసం తక్కువ ధరలో దొరికే ఇడ్లీలను ఎంచుకుంది. ఇక రవాణా విషయానికి వస్తే, బెంగళూరులో ఊబర్, ఓలా వంటి క్యాబ్‌లు బుక్ చేస్తే వందల రూపాయలు ఖర్చవుతాయని అందరికీ తెలిసిందే. అందుకే ఆమె తెలివిగా మెట్రో రైలును ఆశ్రయించింది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గాయి. మధ్యలో ఒక చిన్న టీ బ్రేక్ తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించింది. బెంగళూరులో రూ. 5 వేలకే రూమ్..ఈ ఏరియాలోకి రమ్మని పిలుస్తున్న ఇంటి ఓనర్లు..లంచ్ టైమ్ షాక్!అయితే, మధ్యాహ్నం భోజనం సమయానికి ప్రియాంకకు అసలైన సవాలు ఎదురైంది. బెంగళూరు లోని ఒక హోటల్‌లో మెనూ చూడగానే రేట్లు చూసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సామాన్యమైన భోజనం కూడా చాలా కాస్ట్లీగా అనిపించింది. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన బడ్జెట్ పరిమితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం 120 రూపాయలలోనే తన లంచ్ పూర్తి చేసింది.

పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించింది. మిగిలిన డబ్బుతో సేఫ్..సాయంత్రం వేళ ఆకలి వేసినప్పుడు భారీ రెస్టారెంట్లకు వెళ్లకుండా, ఒక వడపావ్ , టీతో సరిపెట్టుకుంది. అప్పటికే తన బడ్జెట్ దాదాపు అయిపోవచ్చని గ్రహించిన ప్రియాంక, వెంటనే ఇంటికి తిరుగు ప్రయాణమైంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటం టే, 500 రూపాయల బడ్జెట్ పెట్టుకుంటే, రోజు చివరలో ఆమె చేతిలో ఇంకా 200 రూపాయలు మిగిలాయి. అంటే కేవలం 300 రూపాయలతోనే ఆమె తన రోజును విజయవంతంగా ముగించింది .సోషల్ మీడియా స్పందన ప్రియా ఒక షేర్ చేసిన ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఇందిరా క్యాంటీన్లకు వెళ్తే కేవలం 30 రూపాయలకే భోజనం దొరుకుతుంది, ఇంకా తక్కువలో పూర్తి చేయొచ్చు" అని కొందరు సలహాలు ఇస్తుంటే, "మేము కూడా ఇలాంటి బడ్జెట్ ప్లానింగ్ పాటిస్తాం" అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసా యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసామొత్తానికి, ఎంత ఖరీదైన నగరమైనా సరే, అనవసర ఖర్చులకు పోకుండా ప్లాన్ చేసుకుంటే తక్కువతో బతకడం




సాధ్యమేనని ప్రియాంక స్టోరీ నిరూపిస్తోంది. బెంగళూరు లాంటి నగరాల్లో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్న మాట నిజమే. అయితే, విలాసాల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ.. క్యాబ్‌లకు బదులు మెట్రో, స్టార్ హోటళ్లకు బదులు స్థానిక టిఫిన్ సెంటర్లను ఎంచుకుంటే ఖచ్చితంగా డబ్బు ఆదా చేయవచ్చు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా "ఖర్చు అనేది మనం ఉండే నగరం మీద మాత్రమే కాదు, మనం చేసే ఖర్చు చేసే పద్ధతి మీద కూడా ఆధారపడి ఉంటుంది" అని అభిప్రాయపడుతున్నారు

# హైదరాబాద్‌లో డ్రైవర్ లేని పాడ్ టాక్సీలు! ఆ ఏరియా వాళ్లకు పండగే!



## హైదరాబాద్ అంటేనే ఐటీ హబ్

హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాల్లో ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మెట్రో స్టేషన్ వరకు బానే చేరుకుంటున్నాం కానీ, అక్కడ దిగాక ఆఫీసుకి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఒక అద్భుతమైన ప్లాన్ తో ముందుకు వచ్చింది. అదే 'పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్' లేదా మనం వాడుక భాషలో చెప్పుకునే 'పాడ్ టాక్సీలు'.ఏమిటీ పాడ్ టాక్సీ ప్రాజెక్ట్‌పాడ్ టాక్సీలు అంటే డ్రైవర్ అవసరం లేని చిన్నపాటి ఎలక్ట్రిక్ వాహనాలు. ఇవి ప్రత్యేకంగా నిర్మించిన ట్రాక్‌లపై (ఎలివేటెడ్ కారిడార్స్) నడుస్తాయి. ఇవి చూడటానికి చిన్న కార్లలా ఉండి, ఒకేసారి నలుగురు నుంచి ఆరుగురు ప్రయాణించడానికి వీలుగా ఉంటాయి. మీరు మెట్రో స్టేషన్ దిగిన వెంటనే ఈ పాడ్ టాక్సీ ఎక్కి నేరుగా మీ ఆఫీసు వద్దకో లేదా నిర్దేశించిన పాయింట్ వద్దకో చేరుకోవచ్చు. రియల్ ఎస్టేట్‌లో మారిన లెక్కలు! బెంగళూరు, హైదరాబాద్‌లో ట్రెండ్ ఎలా ఉందంటే..ఏ ఏ ప్రాంతాలను కలుపుతుందిప్రస్తుత ప్లాన్ ప్రకారం, హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలను ఈ నెట్‌వర్క్ అనుసంధానిస్తుంది. ముఖ్యంగా..హైటెక్ సిటీ , రాయదుర్గం మెట్రో స్టేషన్లు. నాలెడ్జ్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పరిసరాలు. రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కారిడార్.ఈ ప్రాంతాలన్నీ ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలతో నిండి ఉంటాయి. ఇక్కడ ఫుట్‌ఫాల్ (జనాల తాకిడి) చాలా ఎక్కువ. కాబట్టి, ఈ ప్రాంతాల్లో పాడ్ టాక్సీలు అందుబాటులోకి వస్తే సామాన్యులకు, ఉద్యోగులకు ప్రయాణం చాలా సులువు అవుతుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు! అలాంటి ఇళ్లకే ఫుల్ డిమాండ్!ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఏమిటిఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ముగ్గురు కన్సల్టెంట్స్ (రాజూూ ూాంంశీఎఖ్వం, బిడ్లు దాఖలు చేశారు. వీరు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్ట్ ఎంత వరకు లాభదాయకం? ఎక్కడెక్కడ ట్రాకులు నిర్మించాలి? సాంకేతికత ఎలా ఉండాలి? అనే అంశాలపై నివేదిక ఇస్తారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ప్రభుత్వం , ప్రైవేట్ సంస్థలు కలిసి దీనిని నిర్మించి, నిర్వహిస్తాయి.ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలుసాధారణ బస్సులు లేదా ఆటోల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ఈ పాడ్ టాక్సీలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇది ఎలక్ట్రిక్ వాహనం కావడం వల్ల కాలుష్యం ఉండదు. పైగా, గాలిలో ప్రత్యేక ట్రాక్‌లపై వెళ్తాయి కాబట్టి కింద రోడ్డుపై ఉండే ట్రాఫిక్ జామ్‌లతో అస్సలు సంబంధం ఉండదు. ముంబై వంటి నగరాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టుల గురించి చర్చ జరుగుతోంది, కానీ హైదరాబాద్ నగరం ఈ విషయంలో ఒక అడుగు ముందే ఉంది. త్వరలోనే ఈ కల సాకారమైతే, భాగ్యనగరం ప్రపంచ స్థాయి నగరాల జాబితాలో మరో మెట్టు ఎక్కుతుంది.

# భారత్‌లోకి భారీగా పెట్టుబడులు

## ' డిక్లరేషన్'కు 88 దేశాల సంతకాలు అశ్వినీ వైష్ణవ్

## ఢిల్లీ వేదికగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో

## ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం



కృత్రిమ మేధ భవిష్యత్తుపై అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. భారత్ నేతృత్వంలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్' కు ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాతో సహా మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపినట్లు కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏఐ లక్ష్యాల సహకారంలో ఇదొక మైలురాయిగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "హ్యూమన్-సెంట్రిక్ ఏఐ" విజన్‌ను ప్రపంచ దేశాలు స్వీకరించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏఐ సాంకేతికత ప్రయోజనాలు కేవలం కొద్ది దేశాలకు లేదా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేయాలని అన్ని దేశాలు అంగీకరించాయని ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో మూల సూత్రమైన 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే మంత్రాన్ని ఏఐ టెక్నాలజీ అమలులో అంతర్జాతీయ సూత్రంగా ఈ సదస్సు గుర్తించించినట్లు చెప్పారు. అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్ కూడా ఇందులో భాగస్వాములయ్యాయి."ఢిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' అంతర్జాతీయ సహకారంలో ఒక మైలురాయిని అధిగమించింది. 'ఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' ఏకగ్రీవ ఆమోదంతో ముగిసింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని వినియోగించుకోవడంలో అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి."- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా భారత్ పక్షాన నిలవడం గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. ఏఐ వనరులను కేవలం కొన్ని ధనిక దేశాలు లేదా కొన్ని కార్పొరేట్ సంస్థలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజాస్వామ్యబద్ధం చేయాలని తాము కోరినట్లు చెప్పారు. ఈ సాంకేతికత ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రపంచంలోని ప్రతి మూలకు చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దార్శనికతను ప్రపంచం ఇప్పుడు అధికారికంగా ఆమోదించిందన్నారు.గ్లోబల్ సౌత్ నుంచి తొలి అడుగుఏఐ సాంకేతికతపై సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోనే చర్చలు జరుగుతుంటాయి. అయితే, గ్లోబల్ సౌత్ నుంచి ఇటువంటి భారీ ఏఐ సదస్సును నిర్వహించిన ఘనత భారత్‌కు దక్కింది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను, అక్కడ ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఏఐ పాలన, భద్రత వంటి అంశాలపై ఢిల్లీ వేదికగా విస్తృతమైన చర్చలు జరిగాయి. ఈ సదస్సు కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కాకుండా, ప్రపంచ ప్రసిద్ధ టెక్నాలజీ కంపెనీల నిపుణులు, ఇన్నోవేటర్లు, సివిల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుంచి స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి పరిచయం చేశారు.ఏఐ సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే!ఏఐ వల్ల తలెత్తే ముప్పులను ఎలా అరికట్టాలి? డీప్ ఫేక్స్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సభ్య దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐని సామాన్యుడికి ఉపయోగపడేలా ఎలా మార్చాలి అనే అంశంపై దృష్టి సారించారు.ఏఐ రాకతో ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఎలా అందించాలి అనే దానిపై రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.ఏఐ అల్గారిథమ్స్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని డిక్లరేషన్‌లో స్పష్టం .

# ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

## ఇక డబ్బులు విత్ డ్రా త్వరలోనే కొత్త యాప్

## ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం

## యుపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు


## క్లెయిమ్ దరఖాస్తుల బెడద ఇక ఉండదు

## కొత్త మొబైల్ యాప్ ట్రయల్స్ షురూ

## ఏప్రిల్ నుంచి అందుబాటులోకి





దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) శుభవార్త చెప్పింది. అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పని లేకుండా, ఇకపై క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తేనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ సభ్యులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.సరికొత్త యాప్, అద్భుతమైన ఫీచర్లుప్రస్తుతం పీఎఫ్ సేవలు ఉమాంగ్ యాప్ లేదా యూఏఎన్ పోర్టల్ ద్వారా అందుతున్నాయి. కానీ రాబోయే కొత్త యాప్ పూర్తిగా దీనికోసమే ప్రత్యేకంగా ఉంటుంది. ఈ యాప్‌లో సభ్యులు తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా ఇందులో మరింత సులభంగా ఉంటాయి. పాత పద్ధతిలో క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి.ట్రయల్స్ మొదలయ్యాయిఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో పరీక్షించడానికి ఈపీఎఫ్ఓ ఇప్పటికే రంగంలోకి దిగింది. సుమారు 100 డమ్మీ ఖాతాలతో ప్రస్తుతం ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.ఎంత డబ్బు తీసుకోవచ్చు అయితే పీఎఫ్ ఖాతాలోని మొత్తం డబ్బును యూపీఐ ద్వారా తీసుకునే వీలుండదు. ఖాతాలోని కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేస్తారు. అంటే అది భవిష్యత్తు అవసరాల కోసం ఉంటుంది. మిగిలిన పెద్ద మొత్తాన్ని మాత్రం సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా యూపీఐ ద్వారా వాడుకోవచ్చు. అనారోగ్యం, చదువు, పెళ్లిళ్లు, ఇళ్లు కట్టుకోవడం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రస్తుత సమస్యలుఇప్పుడున్న విధానంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే క్లెయిమ్ అప్లై చేయాలి. అది ప్రాసెస్ అయ్యి డబ్బులు రావడానికి సమయం పడుతుంది. ఏటా సుమారు 5 కోట్ల క్లెయిమ్స్ వస్తున్నాయి. వీటిని పరిష్కరించడం ఈపీఎఫ్ఓకు పెద్ద భారం. ఈ టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను తగ్గించడానికే కొత్త యాప్‌ను తెస్తున్నారు. దీనివల్ల సభ్యులకు సమయం ఆదా అవుతుంది, అధికారులకు పని భారం తగ్గుతుంది.ఆటో సెటిల్మెంట్ మోడ్ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో సెటిల్మెంట్ మోడ్ ద్వారా సేవలను వేగవంతం చేసింది. దీని ద్వారా మాన్యువల్ ప్రమేయం లేకుండానే కంప్యూటర్ ద్వారా 3 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కారం అవుతున్నాయి. గతంలో దీని పరిమితి రూ.1 లక్షగా ఉండేది. ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఇప్పుడు ఎంతో మందికి ఆసరాగా నిలుస్తోంది.బ్యాంకులతో పోటీగా ఈపీఎఫ్ఓకు బ్యాంకింగ్ లైసెన్స్ లేదు కాబట్టి నేరుగా ఏటీఎంలా డబ్బులు ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఈపీఎఫ్ఓ సేవలను బ్యాంకుల స్థాయికి తీసుకురావాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఈ యూపీఐ ఆధారిత విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని తీసుకొస్తోంది. దేశంలోని దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ సభ్యులకు ఇది నిజంగానే ఒక శుభవార్త అని చెప్పవచ్చని సంబంధిత వర్గాలు.




# ‘స్టూడెంట్’గా మేఘాంశ్ శ్రీహరి.. ఫస్ట్ లుక్ వైరల్

రాజ్‌దూత్, కోతి కొమ్మచ్చి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు దివంగత నటుడు, రియల్ స్టార్ శ్రీహరి కుమారుడు మేఘాంశ్ శ్రీహరి. లాంగ్ గ్యాప్ తర్వాత కొత్త సినిమాతో అప్‌డేట్‌తో హాయ్ చెప్పాడు. మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తోన్న చిత్రం స్టూడెంట్ బాలు తత్వమసి డైరెక్ట్ చేస్తున్నఈ మూవీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మేఘాంశ్ శ్రీహరి డ్రాయింగ్ లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో పేపర్‌పై కొన్ని కొటేషన్లను గమనించవచ్చు. ధైర్యం కలిగిన ఒక్క వ్యక్తి మెజారిటీ అవుతాడు.. మెంటల్ మాస్ తుఫాన్ రాబోతుందంటూ రిలీజ్ చేసిన లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమా హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# 2027 ప్రభాస్ నామ సంవత్సరం.. ఒకటి కాదు మూడు భారీ ట్రీట్స్ ప్లాన్ చేస్తున్న రెబల్ స్టార్

ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. ‘బాహుబలి’ తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన ‘రాజా సాబ్’ సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘ఫౌజీ’పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ‘ఫౌజీ’ 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న ‘స్పిరిట్’ ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు ‘బాహుబలి’ ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ‘బాహుబలి’ ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో ‘ఫౌజీ’ కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్ లభించినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు ‘ప్రభాస్ నామ సంవత్సరం’గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ‘స్పిరిట్’, ‘ఫౌజీ’, ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ చిత్రాలు ఒకే ఏడాదిలో విడుదలైతే భారతీయ సినీ పరిశ్రమలోనే అరుదైన రికార్డులు నమోదయ్యే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం ఈ ప్రాజెక్ట్‌ల అధికారిక విడుదల తేదీలపైనే ఉంది.

# రూ. 50 కోట్ల క్లబ్బులోకి ‘మా ఇంటి బంగారం’



బాక్సాఫీస్ వద్ద ‘మా ఇంటి బంగారం’ రికార్డులు సృష్టిస్తోంది. దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత సమంత నటించిన చిత్రమిది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు కథ, కథనం అందించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించాడు. భారీ అంచనాలతో ఈ నెల 19న విడుదలైన ఈ మూవీ తొలి రోజు మిక్స్‌డ్ టాక్ సంపాదించుకుంది. రెండో రోజు నుంచి నెమ్మదిగా పుంజుకొని వీకెండ్‌లో భారీ కలెక్షన్స్ రాబట్టింది. ఫ్యామిలీ ఆడియన్స్, ముఖ్యంగా మహిళలు ఈ చిత్రంపై ఆసక్తిని కనబరుస్తున్నారు. తొలి రోజు ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 13 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇక కేవలం నాలుగు రోజుల్లోనే హాఫ్ సెంచరీ(రూ.50 కోట్లు) కొట్టి రికార్డు క్రియేట్ చేసింది. నాలుగు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ. 50 కోట్ల వసూలు వచ్చినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ చిత్రానికి రూ. 30 కోట్ల బడ్జెట్ అయినట్లు సమచారం. ఇప్పటికే ఓటీటీ, శాటిలైట్స్, ఆడియో రైట్స్ రూపంలో రూ. 35 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక థియేటర్స్‌లోనూ భారీ కలెక్షన్స్ రాబడుతోంది. మొత్తంగా గ్యాప్ తీసుకొని వచ్చిన సమంతకు ‘మా ఇంటి బంగారం’తో భారీ బ్లాక్ బస్టర్ దక్కింది.

# ‘పెద్ది’ తర్వాత మారిన బుచ్చిబాబు ప్లాన్ .. ఇక లాంగ్ గ్యాప్‌లకు గుడ్‌బై



టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. ‘ఉప్పెన’ సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు.వీశీజఱవం దీంతో ‘ఉప్పెన’ తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన ‘పెద్ది’ ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ‘పెద్ది’ విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ‘పెద్ది’ తర్వాత బుచ్చిబాబు గతంలా సంవత్సరాల తరబడి విరామం తీసుకోవాలని భావించడం లేదట. కొంతకాలం విశ్రాంతి తీసుకున్న తర్వాత వెంటనే కొత్త కథలపై దృష్టి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. స్టోరీ డెవలప్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేసి, గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ-ప్రొడక్షన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా పలువురు స్టార్ హీరోలతో ఆయన కాంబినేషన్‌లపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఆయన పూర్తిగా కొత్త కథ అభివృద్ధిపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.



# ‘ది పారడైజ్’ రిలీజ్‌పై క్లారిటీ వచ్చినట్టేనా..

## నాని పాన్ ఇండియా మూవీకి కొత్త రిలీజ్ డేట్ టాక్!

న్యాచురల్ స్టార్ నాని హీరోగా, యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది పారడైజ్’పై ప్రేక్షకుల్లో రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ‘దసరా’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ కాంబినేషన్ మరోసారి కలిసి పని చేస్తుండటంతో సినిమా ప్రకటించినప్పటి నుంచే భారీ ఆసక్తి నెలకొంది. అయితే ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో గత కొంతకాలంగా అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 మార్చిలో విడుదల చేయాలని మేకర్స్ భావించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆగస్టు విడుదలకు సంబంధించి కూడా అధికారిక ప్రకటన రాకపోవడంతో సినిమా డిసెంబర్‌కు వెళ్లే అవకాశముందని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ‘ది పారడైజ్’ను సెప్టెంబర్ 25, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ‘ది పారడైజ్’ షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమాను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా డిజైన్ చేస్తూ, పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని మేకింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్ కూడా అంచనాలను దాటి భారీ స్థాయికి చేరినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయినప్పటికీ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి నమ్మకంతో ఉన్నారట. కంటెంట్, మేకింగ్ స్కేల్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. మరోవైపు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక ప్రతినాయక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కూడా ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు.అలాగే బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ తారాగణం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘దసరా’ తర్వాత నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సంగీతం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు. ‘ది పారడైజ్’ను కేవలం తెలుగు సినిమా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314